


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 28 జూన్ 2025 పేజీలు 12


### పాతబస్తీలో మెట్రో కారిడార్

# పనులను వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్-6 పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్ట రేట్ లోని సమావేశ మంది రంలో మెట్రో కారిడార్ అధికారులు, ,రెవెన్యూ అధికారులతో పనుల నిర్వహణ ,పురోగతిపై సమీక్షించారు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌నుంచి చంద్రాయణ్‌గుట్ట వరకు మెట్రో స్టేషన్లతో విస్తరించి ఉన్న 7.5 కి.మీ కారిడార్,, హైదరాబాద్ పాత నగరంలో కనెక్టివిటీ పెంచే దేశగా ఒక ముఖ్యమైన అంశంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసలు నగరంగా ఇప్పటికే చెప్పడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టును మరింతగా ముందుకు తీసుకెళ్ళేవిధంగా ఇప్పటికే ఉన్న రోడ్లను 100 అడుగులకు పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 821 ఆస్తులను స్వాధీనం చేసుకోగా, అందులో 435 మంది ఆస్తి యాజమానులు సమ్మతిని తెలపడంతో రూ.283కోట్లు పరిహారంగా చెల్లించడం జరిగిందన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ,కారిడార్ వెంబడి ఉన్న అన్ని మతపరమైన నిర్మాణాలను,పాత నగరం సాంస్కృతిక ,చారిత్రక సారాన్ని కాపాడుట జరుగుతుందన్నారు. భూసేకరణ ప్రక్రియ లో వేగవంతం,సమస్యలను పరిష్కరిం చడంద్వారా ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతా యన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,మెట్రో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో ఫ్లై ఓవర్

- అందుబాటులోకి మరో పైవంతెన -నేడు సీఎం చేతుల మీదుగా కొండాపూర్ పీజేఆర్ ఫ్లై ఓవర్ ప్రారంభం
- ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పీజేఆర్ ఫ్లైఓవర్ ను నేడు ప్రారంభించనున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షన్ పీజేఆర్ ఫ్లై ఓవర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసీ ప్రశాంతి, %జజు% ప్రాజెక్ట్స్ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ ఫ్లై ఓవర్ కి పీజేఆర్ పెట్టడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

మిగతా 2లో

# "కొట్టిన కొమ్మలు తొలగించేదెప్పుడు"

- మధురానగర్ వీధుల్లో పేరుకుపోతున్న చెట్ల కొమ్మలు
- విద్యుత్ అధికారులు శ్రద్ధ తీసుకోవాలి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో విద్యుత్ శాఖ సిబ్బంది ఇటీవల కొట్టి పడేసిన చెట్ల కొమ్మలను తొలగించకుండా అలాగే వదిలేయడంతో కాలనీ వాసులు ప్రయాణీకులు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే...మధురానగర్ కాలనీలో అయిదు రోజుల క్రితం విద్యుత్ శాఖ 11 కేవీ సిబ్బంది కొన్ని వీధుల్లో చెట్ల కొమ్మలను నరికి కింద పడేశారు. అయితే ఈవిధంగా నరికి పడేసిన చెట్ల కొమ్మలను వారు అక్కడి నుండి తొలగించకుండా అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. అంతేగాక శుక్రవారం మరికొన్ని వీధుల్లో చెట్ల కొమ్మలను నరికి పడేసి తమ మానాన తాము వెళ్లిపోయారు. ఈ విధంగా అయిదు రోజుల క్రితం కాలనీ హెచ్-బ్లాకులోని హెచ్-31, హెచ్-100, డి-బ్లాకులోని డి-53, డి-55, డి-84 ఇండ్ల వద్ద, మళ్లీ శుక్రవారం సి-బ్లాకులోని సి-8, సి-11, సి-27, సి-81 ఇండ్ల వద్ద 11 కేవీ విద్యుత్ విభాగం వారు కొమ్మలను నరికి తమ పనైపోయిందన్నట్లు ఎంచక్కా వెళ్లిపోయారు. మరి అలా పడేసిన కొమ్మలను ఎవరు తొలగిస్తారనుకున్నారో...అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని కాలనీ అసోసియేషన్ వారు సంబంధిత ఏఈ, ఎస్ఈ లకు వివరించడానికి ఎంత ప్రయత్నించినా స్పందించడం లేదని వారు వాపోయారు. రోజుల తరబడి చెట్ల కొమ్మలు తమ ఇండ్ల ముందు ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంలో వెంటనే తగు శ్రద్ధ తీసుకుని, వీలైనంత త్వరలో వాటిని అక్కడి నుండి తొలగింపజేయాలని కాలనీ ప్రజలు, అసోసియేషన్ వారు కోరుతున్నారు.

## బీసీ బిల్లుపై సిఎం రేవంత్ రెడ్డి

# చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

- బిజెపి కాంగ్రెస్ చిత్తశుద్ధి చూపించాలి
- బిజెపి నిర్లక్ష్యం వహిస్తోంది
- బీసీలను బిఆర్ఎస్ మోసం చేసింది
- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ , రిటైర్డ్ ఐఎఎస్ టి .చిరంజీవులు ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బిల్లు ఆమోదింప చేయాలని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు అన్నారు. లేని పక్షంలోబీసీలం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పలు బీసీ సంఘాల నేతలతో కలిసి సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

# బీసీ బిల్లుపై సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు బీసీల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపిలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంలో బిల్లు ఆమోదింప చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపి ఇప్పటికీ మూడు నెలల సమయం కావస్తున్నా కేంద్రంలో కదలిక లేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి బిల్లు పంపిన అనంతరం ఏడుసార్లు క్యాబినెట్ మీటింగ్ జరిగిందని ఈ బిల్లును మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి వేగంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని లేని పక్షంలో బీసీలు అంతా కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు .ప్రధాని నరేంద్ర మోడీ అపాయింట్మెంట్స్ ఇవ్వకపోతే ధర్నా చేయాలని సూచించారు. 42 శాతం రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పోరాటం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కేంద్రంలో బిజెపి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తేవడంలో కేవలం ఎనిమిది రోజుల్లోనే చట్టం చేసి దేశవ్యాప్తంగా అమలు చేసిందని అదే బీసీల బిల్లు విషయంపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు .బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు బిజెపి కాంగ్రెస్ లు కలిసి కృషి చేయాలని కోరారు. కోర్టు తీర్పులు కూడా బీసీలకు ప్రతికూలంగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల పరిరక్షణ 9వ షెడ్యూల్ లో చేర్చడం ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రిజర్వేషన్ల జీవోలు కోర్టులో నిలబడవని తెలిపారు. భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు మౌలిక సూత్రాలకు అనుకూలమే కాబట్టి 9వ షెడ్యూల్లో పెడితే కోర్టులు సమీక్షించమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అందుకు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, పాలకుర్తి అశోక్, చెన్న శ్రీకాంత్ ఒంటెద్దు నరేందర్, ఘోర శ్యామ్, శ్రీనివాస్, దుర్గయ్య గౌడ్, అవ్వారు వేణు, కొండల్ గౌడ్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, బైరు శేఖర్, ఆయిలి వెంకన్న గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్, ఎర్ర మాద వెంకన్న, రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించిన తో పాటు స్థానికంగా నిర్వహించిన పాదయాత్రలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించామని, బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాత సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్, దుర్గామాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మానవతావాది హెలెన కెల్లర్-దివ్యాంగులపట్ల ప్రభుత్వం అండగా నిలుస్తుంది-రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హెలెన్ కెల్లర్ గొప్ప మానవతావాదని దివ్యాంగులపట్ల చూపిన సహాయ,ఆదర అభిమానాలు ఏప్పటికి గుర్తుండిపోతాయని,ఒక మార్గదర్శిగా నిలిచారని రాష్ట్ర ఏస్సీ,ఎస్టీ మైనార్టీ వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హెలెన్ కెల్లర్ 145వ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరన్న,ప్రిన్సిపల్ సెక్రెటరి అనితా రామచంద్రనసంచాలకులు శైలజతోకల్సి రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు. ప్రారంభంలో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆమె విగ్రహానికి రాష్ట్ర మంత్రి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెలెన్ కెల్లర గొప్ప రచయిత్రి,అ వికలాంగురాలు కావడంతో వైకల్య హక్కులు చెవిటి,అంధులుగా ఉండడం వల్ల కలిగే సవాళ్ళను ఆధిగమించే విధంగా ఏనలేని కృషి చేశారని ఆయన శ్లాఘించారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, దివ్యాంగులపట్ల ప్రేమతో మెలగాలని ఆయన కోరారు. మానసిక వికాసంపై అవగాహన కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపాలని,సమాజంలో దివ్యాంగులకు ప్రత్యేక స్తానం ఉందని, వారి హక్కులు,చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలు చేసిన నృత్యాలకు అందరు ఎంతో మంత్రముగ్ధులయి,వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు వివిధ పరికరాలు,వాహనాలు ఇచ్చే దిశగా రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా దివ్యాంగ విద్యార్థులతోకల్సి సహాపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ అరుణ, సహాయ సంచాలకులు రాజేందర్,సంఘాల అధ్యక్షులు,వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయనగర్ పార్క్‌లో గాంధీ విగ్రహం ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలయన్స్ క్లబ్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం సచివాలయనగర్ లోని మహాత్మాగాంధీ చిల్డ్రన్స్ పార్క్‌లో శుక్రవారం మహాత్మాగాంధీ విగ్రహం ఆవిష్కరణ జరిగింది. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్‌రెడ్డి పిఎంజెఎఫ్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో లయన్ గంపా నాగేశ్వర్‌రావు, యం.జె.ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలక్ట్ లయన్ జివిఎస్ రామయ్య నాయుడు ఆర్ సి పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ వనస్థలిపురం ప్రసిడెంట్ లయన్ విట్టా ధూరయ్య, జనరల్ సెక్రటరీ లయన్ ఎస్.జె.ఎస్ నందకిషోర్, ట్రెజరర్ లయన్ అత్తులూరి మల్లికార్జున్‌రావు, విగ్రహ దాతలు, లయన్ మెంబర్స్, సచివాలయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ పింగళి సాంబశి వరావు, వారి కార్యవర్గ సభ్యులు, హౌజింగ్ బోర్డు ప్రసిడెంట్ సి. చంద్రశేఖర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ ఫార్మర్ ప్రసిడెంట్ డిఎస్‌వి ప్రసాద్, వారి కార్యవర్గ సభ్యులు, పూర్వ అధ్యక్షులు కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# మరో ఫ్లై ఓవర్





**మొదటి పేజి తరువాయి :**ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు సాంత్వన చేకూరుతుందని, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ సౌమ్య, డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ, జిహెచ్ఎంసీ ఎస్ఈ శంకర్ నాయక్, డీఈ ఆనంద్, నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించిన సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్ ఆదేశాలమేరకు సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. ఎస్. మోహన్‌కుమార్ పర్యవేక్షణలో సైఫాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు లక్డికాపూల్ ప్రాంతంలో ప్రత్యేకంగా స్కూల్ బస్సులను,స్కూల్ ఆటోలను,వ్యాన్‌లను నడిపే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ఆటోల్లో అధికంగా స్కూల్ పిల్లలను తీసుకుని వెళ్ళరాదని డ్రైవర్లను సూచించారు.

## ముకుత్ సింగ్ యాదవ్‌పై బ్రాహ్మణుల దాడి హేయమైన చర్య

**బహుజన ప్రజలు బ్రాహ్మణ పూజారులను పిలువకూడదు**

**ముకుత్‌సింగ్ యాదవ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**ముకుత్‌సింగ్ యాదవ్ పై బ్రాహ్మణులు చేసిన దాడిపై ఆర్ఎస్ఎస్ స్పందించాలి**

**బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసి, ఎస్సీ, ఎస్టీ కులాల ప్రజలు తమ ఇండ్లలో శుభకార్యాలకు బ్రాహ్మణ పూజారులను పిలువకూడదని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటావా జిల్లాలో ఎత్వా గ్రామంలో ముకుత్‌సింగ్ యాదవ్ పై బ్రాహ్మణులు దాడి చేయడం బాధాకరమన్నారు. ముకుత్‌సింగ్ యాదవ్ పై దాడి చేసిన బ్రాహ్మణులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముకుత్‌సింగ్ యాదవ్ అనేక గ్రామాలు తిరుగుతూ ఎత్వా గ్రామంలో భాగవత్ కథలు, దేవుని కథలు, ప్రవచనాలు చెప్పే వ్యక్తిపై దాడి చేయడం దురదృష్టకరమన్నారు. మొదటి రోజు కథ విన్న తరువాత ముకుత్‌సింగ్ యాదవ్ కులం యాదవ్ అని తెలియగానే బ్రాహ్మణులు అగ్గి మీద గుగ్గిలమయ్యారని, ముకుత్‌సింగ్ యాదవ్‌ను బ్రాహ్మణులు బూతులు తిడుతూ మొహంపై చెప్పులతో బూట్లు తెగే దాకా విపరీతంగా కొట్టారని, శూద్రుడైన ముకుత్‌సింగ్ యాదవ్ ప్రవచనాలు చెప్పకూడదు. పూజారిగా ఉండకూడదు అని, యాదవ కులం దళితులతో సమానం అంటు గుండు కొట్టించడం హేయమైన చర్య అన్నారు. దీనితో బ్రాహ్మ ణులు ఆగకుండా బ్రాహ్మణ మహిళ మూత్రమును ముకుత్‌సింగ్ యాదవ్ మీద పోశారని ఈఘటనకు బాధ్యులైన వారిపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాద్ కఠిన చర్యలు తీసుకోవాలని డా. అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న హిందూ దేవాలయాలలో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన వారిని పూజారులుగా నియమించాలన్నారు. ముకుత్‌సింగ్ యాదవ్ పై జరిగిన దాడిపై ఆర్ఎస్ఎస్ స్పందించాలని అజయ్ యాదవ్ డిమాండ్ చేశారు.

## పూల్ బాగ్ ఇండ్ల అలాట్‌మెంట్‌పై కలెక్టర్‌కు వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పూల్ బాగ్ బస్తీ వాసులకు ఇండ్ల అలాట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని కలిసి గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్ తో కలిసి కార్పొరేటర్ ఇండ్ల పరిస్థితిపై కలెక్టర్ కు వివరించారు. గత 14 సంవత్సరాలుగా అలాట్మెంట్ కు నోచుకోలేని బస్తీ వాసులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు. అందరికీ పట్టాలు అందించి సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు. గత కలెక్టర్ , ఆర్డిఓ సహకారంతో అలాట్మెంట్ ప్రక్రియకు కావలసిన ప్రణాళికలను సిద్ధం చేశాడని ఆమెకు వివరించారు. మిగిలిన కార్యక్రమాన్ని ముందుకు నడిపించి బస్తీ వాసులకు ఇండ్లను త్వరగా అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నిర్మల్ రాజ్, సుజిత్, ఇక్బాల్, సాయి గౌడ్, శేఖర్ రాజ్, పాల్గొన్నారు.

## జూన్ 29న తెలంగాణ నాయర్ సేవ సంఘం ఆవిర్భావం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కులమతాలకు అతీతంగా నిస్వార్థ సేవ, సామాజిక నిబద్ధతకు పర్యాయపదంగా నాయర్ సేవ సొసైటీ ని తెలంగాణ రాష్ట్రంలో ప్రారంబించునున్నట్లు తెలంగాణ నాయర్ సేవ సొసైటీ అధ్యక్షులు కె. సురేంద్రన్ తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి ఏం.కె. శశి కుమార్, కోశాధికారి పి. సేతుమాధవాన్ తదితరులతో కలసి కె. సురేంద్రన్ తెలంగాణ నాయర్ సేవ సంఘం ఆవిర్భావ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నాయర్ సేవ సొసైటీ 100 సంవత్సరాల క్రితం ప్రముఖ సామజిక వేత్త మన్నతు పద్మనాభన్ స్థాపించారని, దేశం మొత్తం 8 వేల శాఖలతో సేవలందిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 2 లక్షల మంది కేరళ నాయర్ నివసిస్తున్నారని, వారందరిని సంఘటితం చేసి తెలంగాణ నాయర్ సేవ సంఘం ఏర్పాటు చేయడం అయిందని అన్నారు. ఈ నెల 29న హైదరాబాద్, కాప్రా లోని ఎర్ర లలిత ఫంక్షన్ హాల్ లో గోవా రాష్ట్ర గవర్నర్ పి.ఎస్. శ్రీధరన్ పిళ్ళై తెలంగాణ నాయర్ సేవ సొసైటీ ని ప్రారంభిస్తారని, లోక్ సభ సభ్యులు ఎన్.కె.ప్రేమచంద్రన్, ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ కె. విజయచంద్రన్ ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా నాయర్ సేవ సొసైటీకి అద్భుతమైన చరిత్రవుందని, కాలం చెల్లిన ఆచారాలు, నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిందని, విద్య, వైద్య , సాంస్కృతిక రంగాల అభ్యున్నతి కోసం పాటుపడిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ నాయర్ సేవ సొసైటీ కులం, మతం, ప్రాంతం అనే బేధం లేకుండా అన్ని వర్గాల వారి విద్య, వైద్య, సామజిక రంగాల అభివృద్ధికి కృషి చేస్తుందని వెల్లడించారు. సొసైటీ ప్రారంభోత్సవంతోపాటు "నాయర్ కుటుంబ సంగమం" కార్యక్రమం కూడా ఉంటుందని, తెలంగాణ నాయర్ సోదరులు అందరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలనీ కె. సురేంద్రన్ విజ్ఞప్తి చేసారు.

## ఎంబీసీ నిరుద్యోగ యువతకు నాలుగు రోజుల ఉచిత శిక్షణ

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతి యువకులకు హైదరాబాద్ నగరంలో నాలుగు రోజుల పాటు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, రిజ్యూమ్ బిల్డింగ్, కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు, ఆత్మవిశ్వాసం పెంపుదల, మానసిక ఆరోగ్యం వంటి అంశాల్లో శిక్షణ అందించనున్నారు. శిక్షణ కాలంలో ఆహారం, వసతి, ప్రయాణ భత్యం వంటి సదుపాయాలు సంస్థ ద్వారా ఉచితంగా కల్పించబడతాయి. అర్హతలు: వయస్సు: 21 నుంచి 30 సంవత్సరాల మధ్య విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత,ఆధార్ కార్డు, ఎంబీసీ 36 కులాలకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ప్రమాణం: గ్రామీణ ప్రాంతాలకు: రూ.1.50 లక్షల లోపు పట్టణ ప్రాంతాలకు: రూ.2.00 లక్షల లోపు శిక్షణ తేదీలు: జూన్ 28, 2025 నుంచి జూలై 12, 2025 మధ్య విభిన్న బ్యాచ్‌లుగా శిక్షణ జరుగుతుంది. దరఖాస్తు విధానం: ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేయవలెను. దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను జతపెట్టి తేదీ 01-07-2025 సాయంత్రం 5:00 గంటల లోపు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయం లో సమర్పించాల్సి ఉంటుంది. ఈ శిక్షణను ఎంబీసీ యువత ఉపాధి అవకాశాలు పొందేందుకు అవలంబించాలి. మరింత సమాచారం కోసం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరు.

# యువత అప్రమత్తంగా ఉండాలి

**- ఫేక్ హెచ్‌ఆర్‌లు, ఫేక్ కంపెనీల మోసాలు పెరుగుతున్నాయి - నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్న మోసగాళ్ళపై చట్టపరమైన చర్యలు అవసరం**



OFFER LETTER
Strictly Confidentia
BRITANNIA
Date : 27-06-2025
Provisional Emp No : 1203
TO
Mr. A Ramanjula Reddy
Appointment as an SUPERVISOR of Britannia Industries Limited
Dear RAMANJULA
This has reference to your application and subsequent discussions. We are pleased to offer you the position of " SUPERVISOR" with BRITANNIA INDUSTRIES LIMITED.
You Shall be based at Bangalore Head office (Vishakhapatnam).
You are transferable at short notice, to any department or to any office, Branch Division this Company or you will be sent on deputation to any subsidiary company / holding company / Group Company / fellow, as per the discretion this company.
In the event of your transfer/deputation, as the case may be, the terms and conditions of employment outlined here shall continue to apply along with any modifications thereof as may be applicable.
However, you shall be required to adhere to the rules and regulations as prevalent at the new place of posting/ne company to which you are sent on deputation.
1. Date of Commencement
Your employment with Britannia Industries Limited will commence on 07 Jul 2025 Duties.
2. You will be employed in the position of SUPERVISOR Your manager will advise you about your job responsibilities after your joining with us. You will be expected to do your job of your ability at all times as p the job responsibilities advised by your manager at the time of joining or as amended from time to time, as well as such other tasks as may be required by Britannia Industries Ltd.
3. You will be required to comply with Britannia Industries rules, regulations and policies from time to time in force, including, without limitation, those policies set out in Britannia Industries Policies and Procedures, as communicated to you. Britannia Industries reserves the right to change Britannia Industries Policies and Procedures from time to time at its sole discretion and you shall be bound by the same.

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఆత్మవిశ్వాసంతో మరియు ఆశతో ఎదురు చూస్తుంటారు. అయితే, ఇదే సమయాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది ఫేక్ హెచ్ఆర్ లు , నకిలీ కంపెనీలు నిరుద్యోగులను మోసం చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఒక ఉదాహరణ ఆధారంగా, బ్రిటానియా పేరుతో జరిగిన మోసం పై ఓ బాధితుడు చెప్పిన వివరాలు ఏకంగా ఆకలితో ఉన్న వారికి విషంగా మారుతున్నాయని చెబుతున్నాయి. మోసపోయిన యువకుడి కథ:ఉద్యోగం కోసం వెతుకుతున్న ఒక యువకుడికి నాలుగు రోజుల క్రితం బ్రిటానియా కంపెనీ పేరుతో ఫోన్ కాల్ వచ్చింది. ఇంటర్వ్యూ కూడా చేశారు. అనంతరం 1-2 సార్లు కాల్ చేసి వివరాలు అడిగి, శుక్రవారం ఒక ఆఫర్ లెటర్ పంపించి జులై 7 వ తేదీన జాయినింగ్ డేట్ ఇచ్చారు. ?1950 యూనిఫామ్ కోసం పంపాలని అని అడిగారు. ఆఫర్ లెటర్ నిజమైనదిగా అనిపించి, కంపెనీ వారు "లాప్‌టాప్, యూనిఫామ్ కొరియర్ ద్వారా వస్తాయి" అని చెప్పడంతో, యువకుడు నమ్మకం కలిగి డబ్బు పంపించాడు. తర్వాత ఈ విషయం ఒక స్థానిక ఉద్యోగ మార్గదర్శకుడు తెలుసుకొని ఆఫర్ లెటర్ ను పరిశీలించగా, అది ఫోటోషాప్‌తో చేసిన నకిలీ లెటర్ అని నిర్ధారించారు. వెంటనే యువకుడిని అప్రమత్తం చేశారు. కంపెనీ నుండి వచ్చిన నంబర్‌కు తిరిగి ఫోన్ చేయగా, కాల్ రిసీవ్ చేయలేదు. అంతేగాక, కొన్ని నంబర్ల నుండి కంపెనీ వాలాకు ఉద్యోగ మార్గదర్శకులు ఫోన్ చేయించగా కంపెనీ నుంచి మాట్లాడే వ్యక్తులు కార్పొరేట్ స్టైల్‌లో మాట్లాడుతూ నమ్మకం కలిగించినా, నిజాలు బయటపడగానే నంబర్‌ను బ్లాక్ చేసేశారు. వాట్సాప్ ద్వారా కలిసే ప్రయత్నాలు చేసినప్పుడు, "ఇది ఫేక్ అని తెలిసేందుకు ఇంత సమయం పట్టిందా?" అని ఎగతాళిగా మాట్లాడి, అక్కడినుంచి కూడా బ్లాక్ చేశారు. ఈ ఘటన ఏమి చెబుతోంది? ఇది ఒకరి కథ మాత్రమే కాదు. ఇలాంటి ఫేక్ హెచ్ఆర్ లు, నకిలీ కంపెనీలు రోజూ ఎంతోమందిని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. అవి యువత ఆశలను మోసం చేస్తున్నాయి. యువతకి సూచనలు: ఎప్పుడూ డబ్బు అడిగే కంపెనీలను నమ్మవద్దు. ఫోన్, వాట్సాప్, మెయిల్ ద్వారా వచ్చే ఆఫర్ లెటర్లను జాగ్రత్తగా పరిశీలించాలి.




అనుమానాస్పదంగా అనిపిస్తే సైబర్ సెల్‌లో ఫిర్యాదు చేయాలి. నేరుగా ఉద్యోగ మార్గదర్శకుల సలహా తీసుకోవాలి. నిజమైన కంపెనీలు ఎప్పుడూ జాయినింగ్ ముందు డబ్బు అడగవు. ఈ కథనం ద్వారా, యువత ఫేక్ హెచ్ఆర్ లు, నకిలీ కంపెనీల నుంచి అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ విభాగాలు వీరి చట్టపరమైన విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం కల్పించాలని కోరుతున్నారు.

## బాలానగర్ రూపురేఖలు మారుస్తున్న రఘురామ్ గ్రూప్

**- 40కి పైగా ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి - నిర్మాణ రంగంలో నాలుగు దశాబ్దాల అపార అనుభవం**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాలుగు దశాబ్దాలకు పైగా అపార అనుభవంతో, హైదరాబాద్ నగరానికే చెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజం రఘురామ్ గ్రూప్ నగర జీవన పరిస్థితుల్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది. ప్రధానంగా నమ్మకం, నాణ్యత, సృజనాత్మకతలతో నిర్మాణ రంగాన్ని శాసిస్తోంది. నగరంలోని బాలానగర్ ప్రాంతం ఒకప్పటి కంటే ఇప్పుడు బాగా మారిపోయింది. నివాస, వాణిజ్య ప్రాంతాల సముదాయంగా రూపొందుతోంది. దాంతో ఈ ప్రాంతాన్ని తన ప్రాజెక్టులతో తీర్చిదిద్దడంలో రఘురామ్ గ్రూప్ ముందంజలో నిలిచింది.

1986లో స్థాపించిన రఘురామ్ గ్రూప్ ఇప్పటివరకు విజయవంతంగా 40 ప్రాజెక్టులు పూర్తిచేసింది. వెయ్యికి పైగా కుటుంబాలకు విలువతో కూడిన గృహాలను అందించింది. నిర్మాణరంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ, వినియోగదారుల అభిరుచులకు పెద్దపీట వేస్తూ, ఎప్పుడూ అత్యున్నత జీవన ప్రమాణాలు అందించడమే ఈ గ్రూప్ ప్రాధాన్యతగా నిలిచింది. ఈ సందర్భంగా రఘురామ్ గ్రూప్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, "కేవలం ఉండడానికి గూడు అన్నట్లు మాత్రమే కాకుండా, ఒక సంపూర్ణ గృహాన్ని అందించడమే ప్రధానంగా మా ప్రయాణం ఇన్నేళ్లుగా సాగుతోంది. నమ్మకం, సరైన జీవనశైలి,సుదర్ఘకాల మన్నికలను ఈ ఇళ్లు ప్రతిబింబిస్తాయి. బాలానగర్ ప్రాంతం గణనీయంగా మారుతుండడంతో అధునాతన ఆలోచనలతో కూడిన డిజైన్లు, పట్టణాభివృద్ధిలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ ఈ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని చెప్పారు.

రఘురామ్ గ్రూప్ చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు జీహెచ్ఎంసీ అనుమతులు, రెరా సర్టిఫికేషన్‌తో పాటు.. ప్రముఖ ఆర్థిక సంస్థల నుంచి కూడా ఆమోదం ఉంటుంది. సంపూర్ణ పారదర్శకత ఉండడంతో ఇల్లు కొనేవారికి, పెట్టుబడిదారులకు కూడా పూర్తి మనశ్శాంతి లభిస్తుంది. చెప్పిన సమయానికి ప్రాజెక్టు డెలివరీ చేయడం,కస్టమర్లకు పూర్తి సంతృప్తిని ఇవ్వడం,ప్రధానమైన ప్రాంతాల్లో నే ప్రాజెక్టులు చేపట్టడంపై దృష్టి పెట్టడంతో ఈ గ్రూపు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకమైన,దూరదృష్టి కలిగిన సంస్థగా పేరుప్రఖ్యాతులు సంపాదించుకుంది.

సామూహిక జీవనాన్ని మెరుగుపరచాలన్న తన లక్ష్యంలో భాగంగా బాలానగర్ ప్రాంతంలో ఈ గ్రూపు కొన్ని ప్రాజెక్టులు చేపట్టింది. వాటన్నింటినీ కేవలం నివాస ప్రాంతాలుగానే కాకుండా ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి తోడ్పడే జీవనశైలి గమ్యాలుగా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే రుజువైన ట్రాక్ రికార్డు, విశ్వాసం అనే బలమైన పునాదితో రఘురామ్ గ్రూప్ ఇళ్ల కొనుగోలుదారులకు ప్రతి చదరపు అడుగుకు తగిన విలువ, నాణ్యత, సమగ్రత అందిస్తోంది.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
G.W.O.P.No. 23 of 2025
(in the matter of minor Ansh Agarwal, aged 11 Years, Occ: Student)

Between:
Smt Sumitra Devi and others …Petitioners
AND
All concerned …Respondents
To,
ALL CONCERNED

The above petition has filed by the petitioner/ Guardian above named U/S 8(4) R/w 29 of Minority and Guardianship Act of 1956 seeking permission from the Hon'ble court to sell share of the minor child by name Master Ansh Agarwal, aged 11 Years, Occ; Student, in so far as minor share is concerned, i.e about 20 Sq.Yds in schedule "A" Property and about 20 Sq.Yds in schedule "B" property, along with other joint owners i,e legal heirs of late Sri Vishwanath Agarwal.

Any concerned person or persons claiming any interest, in respect of the below schedule properties of the above named minor may present/appear before above said court on 25-07-2025 at 10.30 A.M and put fourth his/their/it claim/objection, if any, along with relevant documents, otherwise this Hon'ble court may take appropriate steps for further proceedings as per law.

SCHEDULE "A" PROPERTY

All that the open plot bearing No.158 admeasuring 200 Sq.Yds, situated in Sy. No.138 & 139, at Tirumala Shiridi Estates, Balapur Village and Mandal, (earlier Saroornagar Mandal), Ranga Reddy District, and bounded by: - NORTH: PLOT NO.157, SOUTH: PLOT NO.161, EAST : 25 FEET ROAD WEST : PLOT NO.159

SCHEDULE "B" PROPERTY

All that the open plot bearing No.159 admeasuring 200 Sq.Yds, situated in Sy. No.138 & 139, at Tirumala Shiridi Estates, Balapur Village and Mandal, (earlier Saroornagar Mandal), Ranga Reddy District, and bounded by: -NORTH: PLOT NO.156. SOUTH:PLOT NO.160, EAST : PLOT NO.158, WEST : 25 FEET ROAD

//BY THE ORDER OF THE HON'BLE COURT//
K. GOVIND REDDY, Advocate,
17-1-383/106, Nagariya Apts, Vinay Nagar Colony, Saidabad, Hyderabad - 59,
PH: 9848681345.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.S.No. 472 of 2025

Between:-
Smt.Gangavaram Padma And 2 others ...Plaintiffs
And
1. The Tahsildar. Saroornagar Mandal, Ranga Reddy District
2. The GHMC.
Represented by its Commissioner. Tank Bund, Hyderabd. Telangana
3. All Concerned ..Defendants
To
D-3 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above. Suit for Declaration declaring the Plaintiffs herein are the Legal Heirs of Late Gangavaram Bucha Reddy. who died on 16-05-2021 and the said suit is stands posted to 22/07/2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 22/07/2025 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER. OF COURT)
M/s.K.Harish Reddy,
Gummalla Bhasker Reddy.
Advocate.
Hyd.
Counsel for the Plaintiffs

# ఈఎస్సిఐ కాలేజీలో మామిడి మొక్కలు నాటిన సిబ్బంది

● డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు ● అరుదైన కేసర్, దశేరి, బంగినపల్లి, అల్ఫాన్సో, నీలం, రత్నగిరి, హిమసాగర్ మామిడి మొక్కలు



హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో శుక్రవారం రోజు మామిడి మొక్కల నాటే కార్యక్రమాన్ని కాలేజ్ సిబ్బంది వైభవంగా నిర్వహించారు. ఈఎస్సీఐ ఆవరణంలో అనేక రకాల వృక్షాలు ఉన్నప్పటికీ మామిడి చెట్లు తక్కువగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని, కేసర్, దశేరి, బంగినపల్లి, అల్ఫాన్సో, నీలం, రత్నగిరి, హిమసాగర్ వంటి అరుదైన రకాల మామిడి మొక్కలను ప్రత్యేకంగా తెప్పించి నాటారు. ఈ సందర్భంగా ఈఎస్సి ఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... మా విశాల ప్రాంగణంలో వివిధ రకాల చెట్లు ఉన్నప్పటికీ మామిడి చెట్లు లేని లోటు కొంతకాలంగా గుర్తించాము. ట్రైనింగ్ కోసం వచ్చే అభ్యర్థులలో చాలామంది ఈ విషయం పట్ల తమ అభిప్రాయాన్ని తెలిపారు. అందుకే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రఖ్యాత మామిడి రకాలను తెప్పించి నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. భవిష్యత్తులో ఈ ప్రదేశం ఒక మామిడి వనంలా రూపుదిద్దుకుంటుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సిబ్బంది లక్ష్మీ కాంతారావు, డా. పి. రాజారావు, శ్రీధర్ బాబు, డా. ఆర్. వెంకట్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, డా. పి. శ్రీధర్, డా. జ్యోతి ,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# బోనాలు చేతివృత్తుల మేళాకు విశేష స్పందన



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బోనాల సందర్భంగా నగరంలో జరుగుతున్న బోనాలు బీసీ చేతివృత్తుల మేళా ప్రదర్శనకు నగర ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్డులోని పెద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో వివిధ రకాల బీసీ వృత్తిదారుల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వివిధ చేతివృత్తుల వారిచే రూపొందించబడిన మట్టి బోనం కుండలు, రంగురంగుల రాఖీలు, వెదురు లాంపులు, తాటి ఆకులతో తయారైన చాపలు, నీరా, అలంకరణ వస్తువులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా తయారు చేసిన మట్టి ఆభరణాలు, వెదురు చేతివృత్తుల వినూత్నత, తాటి ఉత్పత్తుల స్వచ్ఛత సందర్శకులను మెప్పిస్తున్నాయి. 1972 నుంచి తాటి ఆకులతో వివిధ వస్తువులు తయారు చేస్తున్న కెబిటి సుందరి, మట్టి ఆభరణాల తయారీదారురాలు ధనలక్ష్మి,



వెదురు కళను వినూత్నంగా రూపుదిద్దుతున్న నర్సింహ లాంటి ప్రతిభావంతుల స్టాల్స్‌ను ప్రజలు పెద్దఎత్తున సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి



మాట్లాడుతూ, "చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు ప్రోత్సాహం అందించేందుకు బీసీ సంక్షేమ శాఖ విశేష చర్యలు చేపడుతోంది," అని పేర్కొన్నారు. మారుతున్న కాలంతో ఉపాధి కోల్పోతున్న చేతివృత్తుల వారికి శిక్షణ, మార్కెట్ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ ప్రదర్శన ఒక వైపు సాంప్రదాయాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నగర ప్రజలకు పర్యావరణహిత, ఆరోగ్యకరమైన ఉత్పత్తుల వైపు దృష్టి మళ్లించే ప్రయత్నంగా నిలుస్తోంది. ప్రజలంతా తరలివచ్చి వీటిని ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు.

# వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర...!

## దారిపొడవునా ఆధ్యాత్మిక శోభ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్రను ఇందిరాపార్కు ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ ఈ యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. కాంగ్రెస్‌నేత అద్దంకి దయాకర్‌పాల్గొన్నారు. రథయాత్రలో ఇస్కాన్ ప్రధాన ప్రతినిధులు వరదకృష్ణ ప్రభు,సీతారాం ప్రభు, రాధేశ్యాం ప్రభు ప్రారంభ రథ యాత్రలో ప్రత్యేక పూజలుచేసి సందేశమిచ్చారు. శంభువైష్ణవదాస్ ,విష్ణుప్రసాద్,హనుమాన్ విజయ్‌పాల్గొన్నారు. హరే రామ హరే రామ రామ రామ హరే హరి అంటూ భక్తులు నామస్మరణ చేసారు. భజనలు ,కోలాటాలు చేస్తూ రథయాత్రతో కదిలారు. పెద్ద సంఖ్యలో యువతీయువకులు ,మహిళలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం,ఆర్టీసీ క్రాస్ రోడ్స్, నారాయణగూడ,హిమాయత్‌నగర్, లిబర్టీ,బషీర్‌బాగ్, చర్మాస్ అబిడ్స్, గాంధీభవన్ మీదుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకుంది రథయాత్ర,దారిపొడవునా ఆధ్యాత్మికశోభ,పండుగ సందడి నెలకొంది. ఇది నగరంలో 46వ వార్షిక రథయాత్ర. జగన్నాథుడు,




బలభద్రుడు,సుభద్రాదేవి మూర్తులు రథపై ఊరేగాయి. భక్తులు పండ్లు,స్వీట్లు ,తినుబండారులు దేవుళ్ళకు ప్రసాదంగా సమర్పించారు.

# జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సంఘ సేవకుడు, ప్రముఖ బిల్డర్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధించడం కోసం పర్యావరణాన్ని కాపాడేందుకు తన సొంత ఖర్చులతో పదివేల జ్యూట్ బ్యాగులను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు కాలనీలలో పంపిణీ చేశారు. ఈ జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షుడు బాబు మోహన్ మల్లేష్, మల్లేష్ యాదవ్, జనార్దన్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి మీద 'పేర్ల' రాజకీయాలా

## –సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అన్నపూర్ణ క్యాంటీన్ ను ఇందిరా క్యాంటీన్ గా పేరు మార్చడానికి తీసుకున్న నిర్ణయాన్ని కార్పొరేటర్ సామల హేమ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 తరువాత పేదల ఆకలిసి తీర్చాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అన్నపూర్ణ క్యాంటీన్లు, నగరంలోని వలస కూలీలు, నిరుపేదలు, చిన్న ఉద్యోగస్తుల వద్ద మంచి పేరు సంపాదించాయి అని అన్నారు. పూటకు రూ. 5కే మంచి నాణ్యతతో భోజనం అందిస్తున్న ఈ పథకం లక్షల మంది హైదరాబాదీయుల నిత్యజీవితంలో భాగమైంది అని గుర్తు చేశారు. పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన అన్నపూర్ణ క్యాంటీన్‌లను 'ఇందిరా క్యాంటీన్లు'గా మారు పేరుతో నడిపే ప్రతిపాదనకు ఆమోదం తెలపడం పట్ల దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలకు, కట్టిన భవనాలకు పేర్లు మార్చి రేవంత్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇలా పేర్లు మారుస్తూ ప్రభుత్వాన్ని నడిపితే ప్రజలు ప్రభుత్వాన్ని మారుస్తారని తెలిపారు.

# 'ఉద్యమకారుల సంక్షేమంకోసం ప్రభుత్వం ముందుకు రావాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న తొలి,మలి ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రజాగాయని విమల, తెలంగాణ సాంస్కృతక సారథి వెన్నల గద్దర్, సీపీఐ నేత అజీజ్‌పాష,హైకోర్టు మాజీ జస్టిస్ చంద్రకుమార్,శ్రీహరి,హరీత్ రుడా, ప్రొ.ననుమాస స్వామి(తెలంగాణ తొలి ఉద్యమ వాగ్గేయకారుడు), మన్నారం నాగరాజు,చిన్నరాములు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే కార్యచరణమొదలు పెట్టాలని నేతలు పిలిపునిచ్చారు. గత ప్రభుత్వం తప్పిదాలను పదే పదే వల్లెవేయడం గాక తాము ఏం చేస్తున్నామో సీఎం రేవంత్‌రెడ్డి చేసి చూపాలని కోరారు.

# గోల్కొండ కోటలో భక్తులకు తాగునీటి ప్యాకెట్లను అందజేసిన జలమండలి డివిజన్-4 అధికార సిబ్బంది





సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: గోల్కొండ కోటలో ప్రారంభం అయిన శ్రీ జగదాం బిక- శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గోల్కొండ కోటలో జలమండలి డివిజన్-4 జి.ఎం. శ్రీను నాయక్ పర్యవేక్షణలో డి.జి.ఎం. సారథ్యంలో గోల్కొండ సెక్షన్ ఆధ్వర్యంలో భక్తులకు దప్పికను తీర్చేందుకు ప్రత్యేకంగా తాగునీటి పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఆఫీసర్ బి. నర్సింగ్‌రావు ప్రత్యేకంగా తమ సిబ్బందితోకల్సి భక్తులకు తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# శాస్త్రీయ, సంగీత, కళలను యువతరానికి అందించాలి

### తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : శాస్త్రీయ, సంగీత, కళలను యువతరానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నక్షత్ర నాట్య నిలయం, నాట్య తపస్వి ఆధ్వర్యంలో నృత్య నీరాజనం పేరిట గురువారం రవీంద్రభారతిలో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండా ప్రకాష్ ముదిరాజ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ సంగీత కళలు భారతదేశ వారసత్వ సంపద అని కొనియాడారు. అటువంటి సంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు . శాస్త్రీయ సంగీత కళలను యువతరానికి అందించడంలో సాంస్కృతిక సంస్థల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సభకు ముందు వివిధ అంశాలపై కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజా గంగారం, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత వేదాంతం రామలింగ శాస్త్రి, తపస్వి వ్యవస్థాపకులు సిహెచ్ పద్మావతి, సంస్థ వ్యవస్థాపకురాలు కె. శిరీష, డైరెక్టర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : నటి వణ్య ఆగర్వాల్

### శ్రీ సత్యసాయి నిగమాగమంలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన షురూ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025, టాలీవుడ్ వర్ధమాన నటి వణ్య ఆగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని వణ్య ఆగర్వాల్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ జూలై 2వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో



ఉంచారని వివరించారు.

# లంకావీ ఇంటర్నేషనల్ రెగట్టాలో స్వర్ణం

### రెండు రజతాలతో సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ యువ సెయిలర్లు అంతర్జాతీయ పోటీలో సత్తా చాటారు. ప్రతికూల వాతావరణాన్ని, బలమైన పోటీని అధిగమించి చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. మలేషియాలో జరిగిన ప్రతిష్టాత్మక లంకావీ యూత్ ఇంటర్నేషనల్ రెగట్టాలో ఒక స్వర్ణం, రెండు రజత పతకాలను గెలుచుకున్నారు. ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ డబుల్స్ అండర్-19 విభాగంలో తనుజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్ స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. ఈ జోడీ ఆరు రేసుల్లో మూడుసార్లు ప్రథమ స్థానంలో నిలిచి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఇదే విభాగంలో దీక్షిత కొమరవెల్లి, గణేష్ పీర్కట్ల జోడీ రజతం గెలుచుకోవడం విశేషం. దీంతో స్వర్ణ, రజత పతకాలు రెండూ తెలంగాణకే దక్కాయి.

అండర్-15 ఆప్టిమిస్ట్ విభాగంలో లాహిరి కొమరవెల్లి అద్భుత పోరాటపటిమతో రజత పతకాన్ని సాధించింది. ఒక రేసులో అందరికంటే ముందున్నప్పుడు సిగ్నల్‌ను తప్పుగా అర్థం చేసుకోవడంతో స్వర్ణం గెలిచే సువర్ణావకాశాన్ని కోల్పోయింది. అయినప్పటికీ 81 మంది అంతర్జాతీయ సెయిలర్ల మధ్య పోటీలో టాప్-10లో నిలిచి భారత నెం.1 ర్యాంకును నిలబెట్టుకుంది. ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు మొత్తం 9 పతకాలు సాధించింది.ఒక జూనియర్ అంతర్జాతీయ ఈవెంట్‌లో ఇన్ని పతకాలు గెలవడం ఇదే ప్రథమం. ఇందులో తెలంగాణ సెయిలర్లు ఐదు పతకాలతో అగ్రస్థానంలో నిలిచారు. హాంకాంగ్, చైనా, థాయ్‌లాండ్ వంటి బలమైన దేశాలను వెనక్కి నెట్టి మన సెయిలర్లు ఈ ఘనత సాధించారు.

"హుస్సేన్ సాగర్‌లో చేసిన కఠోర సాధనే ఈ విజయానికి కారణం. హైదరాబాద్‌లో జరిగిన మాన్సూన్ రెగట్టా అనుభవం లంకావీలో ఎంతగానో ఉపయోగపడింది" అని స్వర్ణ పతక విజేత, బేగంపేటకు చెందిన తనుజ కామేశ్వర్ ఆనందం వ్యక్తం చేసింది.కోచ్ సుహీమ్ షేక్ మాట్లాడుతూ, "మా జట్టు ప్రదర్శన పట్ల చాలా గర్వంగా ఉంది. గతంలో కేవలం ఒక కాంస్యంతో సరిపెట్టుకున్నాం, కానీ ఈసారి పతకాల పంట పండించాం. తదుపరి లక్ష్యం ఒమన్‌లో జరిగే ఆసియా పోటీలు" అని ధీమా వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నగరానికి తిరిగివచ్చిన ఈ యువ క్రీడాకారులు జూలై 1 నుంచి హుస్సేన్ సాగర్‌లో జరగనున్న తదుపరి రెగట్టా పోటీల కోసం తమ శిక్షణను పునఃప్రారంభించనున్నారు.

# బోనాల ఉత్సవాలకు సదుపాయాలు కల్పించాలి : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్, ఎల్ బీ నగర్, మూడుగుళ్ళ వద్ద కార్పొరేటర్ శ్రవణ్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎల్ బీనగర్ లో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్స్ పనులను పరిశీలించారు.ముఖ్యంగా అమ్మవారి గుళ్ళు, మెయిన్ రోడ్స్, బోనాలు వెళ్లే దారిలో ప్యాచ్ వర్క్స్ పూర్తి చెయ్యాలని అధికారులకు సూచించారు. అనంతరం మూడు గుళ్ళు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల నిర్వహణ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. బోనాల పండుగ సందర్భంగా అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. సివరేజ్ పొంగ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా లైట్లు, శానిటైజేషన్, దోమల మందు, మంచి నీటి సరఫరాపై దృష్టి సారించాలని కార్పొరేట ర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఎంఓహెచ్ మంజుల, జీహెచ్ఎంసీ ఏఈ నవీన్ , వాటర్ వర్క్స్ ఏఈ నవీన్, ఏఈ వనజ, గుడి కమిటీ అధ్యక్షులు కావలి ఈశ్వర్ యాదవ్, సుందర్ యాదవ్, దేవాలయ



కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ క్షేత్రస్థాయి పర్యటన ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ఇతర అధికారులతో కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లో శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన జరిపారు. ఈ సందర్భంగ హిమాయత్ నగర్ డివిజన్లోని పాత కమిటీ హాళ్లు మరమ్మత్తులు, నూతన కమిటీ హాల్ల నిర్మాణం, చంద్ర నగర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీల పునర్నిర్మాణం చేపట్టాలని సూచించారు. షంషీర్బాగ్లోని డ్రైనేజ్, సిసి వర్క్ ఇప్పటికీ రెండు సార్లు అనుమతు లిచ్చి, క్యాన్సిల్ చేయడం జరిగిందని డిసికి తెలిపారు. కనుక వీటిపై తక్షణం డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తగిన నిర్ణయం తీసుకొని పరిష్కరించాలని ఆమె కోరారు.

# యాగశాల ప్రారంభోత్సవానికి 'ఎమ్మెల్యే'కు ఆహ్వానం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లోని వరసిద్ధి వినాయక ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాగశాల ప్రారంభోత్సవా నికి హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యు లు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించా రు. శుక్రవారం వారు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ఈ నెల 29 ఆదివారం గో యాగశాల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# మల్కాజిగిరి సమస్యలను పరిష్కరించాలి

### జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినతి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ కు సంబంధించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.శుక్రవారం ఆయన, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని వివిధ డివిజన్ లలో స్మశాన వాటికల అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైన్, బాక్స్ డ్రైన్లు, రెండవ దశ సిఆర్ఎంపి రోడ్లు, సిసి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొ రేటర్ మేకల సునీత రాముయాదవ్, బిఆర్ఎ స్ సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, దుంబాల సత్తయ్య, అమీనుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు,వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో గ్రాండ్ గ్లోబల్ విజన్ ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:"ఏక్ పెడ్ మా కే నామ్"బ్యానర్ కింద కేవలం 1 గంటలో 500,000 కంటే ఎక్కువ చెట్లను నాటిన చారిత్రాత్మక ఘనత తర్వాత, సేవ్ ఎర్త్ మిషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.ప్రపంచ వాతావరణ మేల్కొలు పుతూ,భారతదేశం అంతటా భారీ భాగస్వామ్యంతో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కొట్టే ప్రచారం అంతర్జాతీయంగా జరుపుకుంది. ఫోర్బ్స్,ఫాక్స్, బిజినెస్ ఇన్‌సైడర్ ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ టీవీ నెట్‌వర్క్ లతో సహా ప్రతిష్టాత్మక మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమం జూలై 3న సాయంత్రం 6:00 గంటలకు అహ్మదాబాద్‌లోని ఐకానిక్ గిఫ్ట్ సిటీ క్లబ్‌లో జరుగుతుంది.ఏకీకృత వాతావరణ లక్ష్యం వైపు అంతర్జాతీయ అధ్యాయాలను సమీకరిస్తుంది. సేవ్ ఎర్త్ మిషన్ గ్లోబల్ నెట్‌వర్క్‌లోని నాయకులు, ప్రతినిధులు వాలంటీర్లు హాజరవుతారని అంచనా వేయబడిన ఈ కార్యక్రమం, దేశవ్యాప్తంగా తోటల పెంపకం డ్రైవ్‌లు, కొత్త ప్రపంచ సహకారాలు తిరిగి అడవుల పెంపకం స్థిరత్వం వైపు వేగవంతమైన పురోగతికి వేదికను నిర్దేశిస్తుంది.గ్లోబల్ పబ్లిక్ ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఈ స్థానాన్ని ఖరారు చేశారు, అబుదాబి, దుబాయ్, గోవా, బ్యాంకాక్ మరియు అహ్మదాబాద్‌తో సహా షార్ట్‌లిస్ట్ చేయబడిన నగరాలను సేవ్ ఎర్త్ మిషన్ గ్లోబల్ కమ్యూనిటీకి సమర్పించారు. అత్యధిక ఓట్లతో, అహ్మదాబాద్‌ను ఆతిథ్య నగరంగా ఎంపిక చేశారు, వాతావరణ చర్యలో ఈ తదుపరి అధ్యాయానికి భారత దేశాన్ని కేంద్రంగా నిలిపారు ."ఇది భారతదేశానికే కాదు, మొత్తం ప్రపంచానికే గర్వకారణమైన క్షణం. ప్రజలు మాట్లాడారు, మరియు అహ్మదాబాద్ ప్రపంచ వాతావరణ సంఘీభావానికి చిహ్నంగా ఉద్భవించింది," అని సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా చాప్టర్ అధ్యక్షుడు సందీప్ చౌదరి అన్నారు. "గ్లోబల్ విజన్ అన్వీలింగ్‌లో, ప్రపంచ చెట్ల పెంపకం, సరిహద్దు సహకారాల కోసం సేవ్ ఎర్త్ మిషన్ యొక్క రోడ్‌మ్యాప్‌ను మరియు 2040 నాటికి 30 బిలియన్ చెట్ల మైలురాయిని సమిష్టిగా చేరుకోవడానికి పౌరులు, కార్పొరేట్‌లు మరియు ప్రభుత్వాలను ఎలా సమీకరిస్తామో నేను ప్ర??్నతం చేస్తాను."సేవ్ ఎర్త్ మిషన్ గ్లోబల్ విజన్ ఆవిష్కరణలో కీలక ప్రసంగాలు, వ్యూహాత్మక భాగస్వామ్య ప్రకటనలు, దేశాల వారీగా తోటల పెంపకం నిబద్ధతలు, సాంస్కృతిక ప్రదర్శనలు భూమి యొక్క పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఏకీకృత ప్రపంచ ప్రకటన ఉంటాయి.ఈ సంఘటన వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా ప్రపంచం చేస్తున్న పోరాటంలో ఒక కీలకమైన మలుపును సూచిస్తుంది - వాగ్దానాల స్థానంలో చర్య తీసుకునే క్షణం మరియు పచ్చని, మరింత స్థిరమైన గ్రహం వైపు సమిష్టి చర్యలు తీసుకునే క్షణం.

# పర్యావరణ పరిరక్షణకు నడక చిత్రపురి పబ్లిక్ స్కూల్ విద్యార్థులలో చైతన్యం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చిత్రపురి పబ్లిక్ స్కూల్ లో ప్రకృతి పర్యావరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పర్యావరణంపై అవగాహన పెంచేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు "పచ్చదనమే పరిరక్షణ", "ప్రకృతి మిత్రులం అవుదాం", "పచ్చదనం పెంచుదాం %-% భూమిని కాపాడుదాం" వంటి నినాదాలు చేస్తూ పర్యావరణ రక్షణపై తమ కర్తవ్యాన్ని చాటి చెప్పారు. కార్యక్రమం సందర్భంగా, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ గురించి ఓ నాటకం ప్రదర్శించారు, ఇది అందరినీ ఆకట్టుకుంది. అనంతరం, పర్యావరణాన్ని మనం నిర్లక్ష్యం చేస్తే, అది మన భవిష్యత్తుకే ప్రమాదంగా మారుతుందన్న విషయాన్ని "ఇమాజినేషన్ యాక్టివిటీ" ద్వారా ప్రిన్సిపాల్ కరుణ బిందు విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో చిత్రపురి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని ప్రత్యక్ష పర్యవేక్షణ లో, సెక్రటరీ దొర, ఇంచార్జ్ కొంగర రామకృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యకలాపం విద్యార్థులలో పర్యావరణ పట్ల చైతన్యం, బాధ్యతను పెంచే దిశగా మంచి మైలురాయిగా నిలిచింది.

# ప్రభుత్వ సలహాదారునితో పాతబస్తీ కాంగ్రెస్ నాయకుల భేటీ

చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ తో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ వలి ఉల్లాహ్ సమీర్ అధ్యక్షన బహదూర్పురా, చార్మినార్, యాకాత్పురా ఇంచార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, రవిరాజ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ వ్యవరాల గురించి, కాంగ్రెస్ నాయకుల సమస్యల గురుంచి చర్చించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ హైదరాబాద్ లోని పాతబస్తీ లో పని చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని, పార్టీ, నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ అందిస్తున్న అన్ని సంక్షేమ పతాకాలు ప్రజలని అందే విధంగా అందరూ సమిష్టిగా పని చెయ్యాలని కోరారు. ఇదిలావుంటే బహదూర్పురా నియోజకవర్గం శక్కర్ గంజ్ లోని జగ్గన్నత్ స్వామి మందిరంలో శ్రీ జగ్గన్నత్ స్వామి రథ యాత్రలో కె. రవి రాజ్ తో కలిసి కాంగ్రెస్ నేత పులి పాటి రాజేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రఘు వీర్ సింగ్, సురేష్, రవి లతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు.



# జిహెచ్‌ఎంసి స్పోర్ట్స్ మేట్‌లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, ఉద్యోగులు, మరియు ప్రెస్ రిపోర్టర్ల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ 2025 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. వివిధ క్రీడల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఈరోజు షటిల్ బ్యాడ్మింటన్ మ్యాచ్‌లో పాల్గొని అందరి సంతోషానికి కారణమయ్యారు.డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "జిహెచ్‌ఎంసి నిర్వహించిన ఈ ప్రత్యేక క్రీడా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించింది.



ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా కార్పొరేటర్లు, ఉద్యోగులు, మరియు ప్రెస్ రిపోర్టర్ల మధ్య ఐక్యత ఏర్పడింది. ఇది అందరికీ ఒక కొత్త ఉత్సాహం నింపుతుంది," అని పేర్కొన్నారు.ఆమె జిహెచ్‌ఎంసి చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా క్రీడా స్ఫూర్తి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతీ ఆటగాడి ఉత్సాహాన్ని అభినందిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## పార్టీల ఎత్తుగడలతోనే బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఆలస్యం

### రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక జీవో తెస్తే ఆపార్టీ బిసిల సంపూర్ణ విశ్వాసం సాధిస్తుందని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అభిప్రాయపడ్డారు. 42శాతం రిజర్వేషన్ల పై రాజకీయ పార్టీల ఎత్తుగడలను బిసిలు గమనిస్తున్నారని , వీరి చర్యల కారణంగానే రిజర్వేషన్లు ఆలస్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . శుక్రవారం సంఘం రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.. రెండు జాతీయ పార్టీల వ్యూహ ప్రతి వ్యూహాల్లో బిసిలు పావులు కావోద్దని ఆయన అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో తన చిత్తశుద్ధిని నిరూపించుకున్న కాంగ్రెస్ పార్టీ, చివరిదశగా ప్రత్యేక జీవో రిజర్వేషన్లను రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బిసి కుల సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సారి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి ని కలిసే విధంగా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత బుజాన వేసుకోవాలని తెలిపారు.ఈ డబ్ల్యూస్ రిజర్వేషన్ల విషయంలో మూడు రోజుల్లో బిల్లు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడి బిసిల న్యాయమైన 42 శాతం రిజర్వేషన్ల విషయంలో వెనుకంజ వేయడం తగదని హితవు పలికారు. ఈ వర్ష కాల పార్లమెంట్ సమావేశాల్లోనే 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 షేడ్యూల్ లో పొందు పరిచి రిజర్వేషన్ల అమలు చేసే విధంగా కృషి చేయలని కోరారు. అప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలని అంబాల నారాయణ గౌడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు

## రాంనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన



రాంనగర్ డివిజన్‌లో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ పర్యటించారు. డివిజన్‌లోనిపలు బస్తీల సమస్యలను చర్చించారు. స్థానిక డివిజన్ ప్రజలు ,నేతలతో ఆయన మాట్లాడారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్,దామోదర్ రెడ్డి, ముదిగొండ మురళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి సేవలో..
## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తల్లి మర్రి అరుంధతి రెడ్డి, సతీమణి మర్రి మమ తారెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వ హణ అధికారి మహేందర్ గౌడ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైద్య చికిత్సలో ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్ : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఆనారోగ్యంతో బాధ పడుతున్న వారికి వైద్య చికిత్సలో ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అన్నారు. శుక్రవారం సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం ద్వారా మంజూరైన ఎల్.ఓ.సి. చెక్కుల పంపిణీ కార్యక్రమం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3,50,000 విలువగల ఎల్.ఓ.సి. చెక్కులను లబ్దిదారుల కుటుంబసభ్యులకు పంపిణీ చేయడం జరిగింది. అమ్తుల్లా తస్లీంకు రూ.2,00,000, బేసన్ గౌరి బాయి రూ.75,000, శ్రీ గుడ్డితి రామాంజనేయులు రూ.75,000లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం అవసరమైన వారికి సకాలంలో అందేలా చూసే ప్రయత్నంలో భాగంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ నిధుల ద్వారా లబ్దిదారులకు వైద్య చికిత్సలో ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం గౌరీష్, 125 డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, సురేందర్ రెడ్డి, కళ్ళెం శ్రీనివాస్ గౌడ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## వందపడకల ఆసుపత్రికి కేటాయించిన హౌసింగ్ బోర్డు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం వినతి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : .వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఆసుపత్రి నిర్మించాలని శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కోరుతూ, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి కాలనీ ఆసియాలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపును సొంతం చేసుకుందని, హౌసింగ్ బోర్డు కాలనీ నిర్మాణ సమయంలో ప్రజా అవసరాల నిమిత్తం ఆసుపత్రి నిర్మాణం కోసం ఐదవ ఫేజ్ వద్ద సుమారు ఒక ఎకరం 17 గుంటల స్థలాన్ని కేటాయించారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో హౌసింగ్ బోర్డు అధికారులను ఒప్పించి ఆసుపత్రికి కేటాయించిన స్థలంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు కేటాయించి అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శంఖుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. అయితే నిబంధనల ప్రకారం హౌసింగ్ బోర్డు ఆధీనంలోని సదరు స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కు అప్పగించిన తరువాత వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. హౌసింగ్ బోర్డు అధికారులు ఆసుపత్రి స్థలాన్ని అప్పగిస్తా మని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ వైద్య విధాన పరిషత్ కు పలుమార్లు లేఖ రాసినప్పటికీ వైద్య విధాన పరిషత్ అధికారులు గానీ, మేడ్చల్ జిల్లా వైద్య విభాగం అధికారులు గానీ స్పందించడం లేదన్నారు. హౌసింగ్ బోర్డు నుంచి స్థలాన్ని స్వాధీనం చేసుకొని వైద్యశాఖ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గత అధికారులను కలెక్టర్ ను స్వయంగా కలిసి కోరినప్పటికీ ఇంతవరకూ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా తమరు ఈ విషయమై దృష్టి సారించి వెంటనే వందపడకల ఆసుపత్రి కోసం కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ఆసుపత్రి నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు.

## కార్మికుల కష్టాల్లో తోడుంటున్న నాయకులు బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్మికుల కష్టాల్లో తోడుంటున్న నాయకులు బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి. కార్మికులకు సమస్య ఉందని తెలిస్తే చాలు నేనున్నానంటూ పరిష్కరించేందుకు ముందుంటాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" గాజులరామారం పరిధిలోనిలో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడం జరిగింది. అతనికి ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం రూ. 24,000 వేల రూపాయలు రావాల్సి ఉంది. పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ తనను కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదని తెలుసుకున్నాడు. సన్నిహితుల ద్వారా బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేత్తనం రూ.24,000 వేల రూపాయలు శుక్రవారం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుడు నాదిష్ మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్-2025లో, ప్రపంచ గుర్తింపు సాధించిన గీతం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత ర్యాంకింగ్ ఏజెన్సీ ప్రచురించిన ప్రతిష్టాత్మక టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్-2025లో గీతం గణనీయమైన ప్రపంచ గుర్తింపును పొందిందని డైరెక్టరేట్ ఆఫ్ అక్రిడిటేషన్, ర్యాంకింగ్ గర్వంగా ప్రకటించింది. ఆ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.రాజా ప్రభు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు.ఒక ప్రధాన మైలురాయి గా చెప్పుకోదగ్గ, ఐక్యరాజ్య సమితి 17సుస్థిరాభి వృద్ధి లక్ష్యాలలో గీతంర్యాంకు పొందినట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అతి కొద్ది విశ్వవిద్యాలయాలు మాత్రమే ఈ ప్రత్యేకతను సాధించనట్టు తెలిపారు.స్థిరత్వం, విద్యా నైపుణ్యం, సామాజిక ప్రభావం పట్ల గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతోందన్నారు. ఏడు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో,వంద ఉత్తమ ప్రపంచ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గీతం గుర్తింపు పొందడం ఈ ఏడాది ర్యాంకింగ్స్ లో ఒక విశిష్ట విజయంగా పేర్కొన్నారు. సరసమైన ,స్వచ్ఛమైన శక్తి విభాగంలో గీతం 81వ ర్యాంకు సాధించిందని, ఇది సంస్థ ప్రయాణంలో తొలి, అద్భుతమైన ఘనతగా అభివర్ణించారు. గత నాలుగేళ్లుగా ఈ ర్యాంకింగులలో గీతం స్థిరమైన పురోగతిని ప్రదర్శిస్తోందని, 2022లో నాలుగు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల విభాగాలలో, 2023లో ఎనిమిది, 2024లో 12, ఈ ఏడాది 17 విభాగాలలో గీతం క్రమాభివృద్ధిని ప్రదర్శించినట్టు డాక్టర్ రాజా ప్రభు వివరించారు. విద్యావేత్తలు,పరిశోధన, సమాజం తో మమేకం కావడంలో స్థిరత్వాన్ని, గీతం యొక్క వ్యూహాత్మక ఏకీకరణను ఈ ఎదుగుదల ప్రతిబింబిస్తోందన్నారు. ఆవిష్కరణ, సామాజిక ఔచిత్యం,నిరంతర అభివృద్ధి ద్వారా అర్థవంతమై న మార్పు వైపు సంస్థను నడిపించడంలో గీతం నాయకత్వం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమిష్టి ప్రయత్నాలకు ఈ గుర్తింపు నిదర్శమని చెప్పారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ రాజా ప్రభు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ ప్రమాణాలను అందుకోవడానికి గీతం కట్టుబడి ఉందని, అన్ని వేదికలలో ఈ గర్వించదగ్గ క్షణాలను పంచుకోవడాన్ని కొనసాగిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్పీఆర్డీ వేడుకలు




ముషీరాబాద్,మేజర్న్యూస్ : వికలాంగుల హక్కుల పరిరక్షణకోసం కృషిచేస్తామని ,సాంస్కృతిక ఉత్సవాల్లో వికలాంగ కళాకారులకు అవకాశాలు కల్పిస్తా మని సాంస్కృతిక సారథి ఛైర్పర్సన్ గుమ్మడివెన్నెల తెలిపారు. సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు జరిగాయి.ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యావేత్త రమిజాబీ మెమోరియల్ అవార్డులను ఈ సందర్భంగా అందజేసారు. వికలాంగ విద్యార్థుల ఆటాపాట అలరించింది.మురళీధరన్,భాషా నావాజ్ ఖాన్,ఎన్పీఆర్డీ కార్యదర్శి యం.అడివయ్య,హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల ఛైర్మెన్ ఉమర్ ఖాన్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.ఉమర్ ఖాన్ తన మాతృమూర్తి రమిజాబీ స్ఫూర్తిని వివరించారు.

## సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటాను

### -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:సమాజ సేవలో తానెల్లప్పుడూ ముందుంటానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.శుక్రవారం జరిగిన ఎన్ లైట్ ఎబిలిటీస్ ఎన్జీఓ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ శారీరక, మానసిక పరిపక్వత లేని పిల్లలకు సేవ చేయడం దైవ సేవతో సమానం అన్నారు.అటువంటి వారి మంచి చెడులు చూసుకునేందుకు ఎన్ లైట్ ఎబిలిటీస్ సంస్థ ముందుకు రావడాన్ని అభినందించారు.సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఓ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్తర్,మౌనిక,చంద్రశేఖర్ తదితరులున్నారు.

## రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్క్ స్థలం కబ్జాకు నిరసనగా ధర్నాలి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జీడిమెట్ల గ్రామంలో ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై శుక్రవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన చేపట్టారు. ఏ ఒక్క అధికారికుడు కూడా కార్యాలయానికి హాజరు కానందున అసోసియేషన్ ప్రతినిధులు కార్యాలయ గేట్కు తమ వినతిపత్రాన్ని తాళం వేసి గ్రిల్కు కట్టిపెట్టారు. ఈ ధర్నాలో కాలనీ అధ్యక్షుడు అప్పల శేఖర్, నాగరాజ్, రాజేశ్వర్, ప్రదీప్, నర్సింలు, వీరబాబు, కుంట స్వామి, సంజీవరెడ్డి, నవీన్ అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ ఓనర్లు, బీజేపీ సీనియర్ నాయకుడు ఆకుల సతీష్, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షుడు పులి బలరామ్, నల్ల జై శంకర్ గౌడ్ బీజేపీ అధికార ప్రతినిధి మేడ్చల్ అర్బన్ జిల్లా, చందు తదితరులు పాల్గొన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు కబ్జాదారులకు మద్దతు ఇస్తున్నారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు.

## సున్నంచెరువు పరిసర ప్రాంతాల
# ట్యాంకర్ల నీటితో ఆరోగ్యానికి ముప్పు



▸▸ మాదాపూర్ సున్నం చెరువుపై విస్తుపోయే విషయాలు ▸▸ ప్రజలకు హైడ్రా హెచ్చరిక ▸▸ హైదరాబాద్ మాదాపూర్ సున్నం చెరువులో భారీగా సీసం కాలుష్యం ▸▸ పరిమితికి 12 రెట్లు అధికంగా ఉన్నట్లు హైడ్రా అధ్యయనంలో వెల్లడి ▸▸ చెరువు నీటిని నిత్యావసరాలకు కూడా వాడొద్దని తీవ్ర హెచ్చరిక ▸▸ ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలు కూడా అత్యంత ప్రమాదకరం ▸▸ నగరంలోని ఆరు చెరువుల పునరుద్ధరణలో భాగంగా సర్వే ▸▸ 10 కోట్లతో సున్నం చెరువు అభివృద్ధి చేపట్టిన హైడ్రా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని మాదాపూర్‌లో గల సున్నం చెరువు నీరు అత్యంత ప్రమాదకరంగా మారినట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ చెరువు నీటిలో పరిమితికి మించి ఏకంగా 12 రెట్లు అధికంగా సీసం ఉన్నట్లు తేలడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలు సైతం ప్రమాదకర స్థాయిలో కలుషితమైనట్లు తేలింది.

హైదరాబాద్ నగరంలోని ఆరు ప్రధాన చెరువుల పునరుద్ధరణకు 'హైడ్రా' నడుం బిగించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సున్నం చెరువుపై దృష్టి సారించింది. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) సహకారంతో చెరువులోని నీటి నమూనాలను సేకరించి, శాస్త్రీయంగా పరీక్షించింది. ఈ పరీక్షల్లో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి.

హైడ్రా నివేదిక ప్రకారం, సున్నం చెరువు నీరు తీవ్రంగా కలుషితమైంది. ముఖ్యంగా, మనుషుల ఆరోగ్యానికి అత్యంత హానికరమైన సీసం (లెడ్) పరిమితికి మించి 12 రెట్లు అధికంగా ఉన్నట్లు స్పష్టమైంది. ఈ నీటిని తాగవద్దని, కనీసం రోజువారీ అవసరాలకు కూడా వినియోగించవద్దని హైడ్రా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. చెరువు నీటి వాడకం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిలో సీసం 12 రెట్లు, కాడ్మియం రెండు నుంచి మూడు రెట్లు, నికెల్ రెండు రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది. సహజంగా నీటిని మరగబెట్టి తాగమంటారు. కానీ ఇక్కడి నీటిని మరగబెట్టి తాగినా ప్రయోజనం లేదని హైడ్రా హెచ్చరించింది. చెరువుల పునరుద్ధరణలో సున్నం చెరువుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

● కుల గణన అభినందనీయం ● తప్పులను సవరించాలి ● బీసీల్లో యాదవులకు అన్యాయం జరిగింది ● రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు మంత్రి పదవి కేటాయించాలి ● యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. గురువారం అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దేశవ్యాప్తంగా జన గణనలో కుల గణనను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా యాదవులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. గతంలో ప్రతి క్యాబినేట్‌లో యాదవులకు సముచిత స్థానం కల్పించగా, ఇప్పుడున్న ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా యాదవ సామాజిక వర్గంలో ఒకరికి ఎమ్మెల్సీ ఇచ్చి అయినా సరే సీనియర్ నాయకులకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో యాదవులకు సీటు ఇవ్వాలని, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా మార్కెటింగ్, జిల్లా పదవులలో తగిన ప్రాధాన్యత ఇవ్వాన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని కొమురవెల్లి, ఐనవోలు మల్లన్న స్వామి దేవస్థానం చైర్మన్ పదవి యాదవులకే కేటాయించి, రాజకీయంగా యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బీసీ కుల గణన అభినందనీయమని, కానీ, ఇందులో యాదవుల సంఖ్యా పరంగా తేడాలు ఉన్నాయని, మరోసారి సరిచూసి ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో యాదవ సోదరులు పెద్ద ఎత్తున్న బరిలోకి దిగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కోకాపేట్ యాదవ్ భవన్ ప్రారంభోత్సవంపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్, లడ్డు యాదవ్, అజయ్ కుమార్ యాదవ్, రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు చెందిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, యాదవ సంఘం సభ్యులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కల్యాణోత్సవాల్లో అప్రమత్తంగా ఉండాలి
### -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు సూచించారు.బోనాల పండుగ నేపథ్యంలో అమీర్ పేట డివిజనులోని ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు.అమ్మవారిని దర్శించుకొకి ప్రత్యేక పూజలను చేయించుకున్నారు.అనంతరం మాట్లాడుతూ కల్యాణోత్సవాల్లో మూడు రోజుల పాటు జరిగే ఎదురుకోళ్ళు, కల్యాణోత్సవం,రథోత్సవం సమయాల్లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.భక్తులకు ఉచితంగా ప్రసాద వితరణ చేయాలని దేవాలయ ఈఓ మహేందర్ గౌడ్ కు తెలిపారు.అదే విధంగా బోనాలను సమర్పించడానికి వేలాది మంది భక్తులు వస్తారని, వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.త్రాగునీటి సౌకర్యం, చెప్పుల స్టాండ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీసు అధికారులు భద్రతతో పాటు ట్రాఫిక్ నియంత్రణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.జిహెచ్ఎంసీ అధికారులు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో శుక్రవారం బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చుంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన పనితీరుతో అపూర్వమైన వృద్ధిని సాధించిన దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్, మేజర్‌న్యూస్: 2022-23, 2023-24 , 2024-25 వరుసగా మూడు సంవత్సరాలు జోన్‌ను నడిపించడంలో కీలక పాత్ర పోషించిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నాయ కత్వంలో ఒక అద్భుతమైన యుగం.దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్) 2022%-23, 2023-%24, 2024%-%25 వరుసగా మూడు ఆర్థిక సం వత్స రాలు అత్యుత్తమ పని తీరును అందించడం ద్వారా వృద్ధి , పరివర్తన యొక్క చారిత్రాత్మక దశలోకి ప్రవేశించింది. ఈ అద్భుతమైన ప్రయాణాన్ని జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ దూరదృష్టి గల నాయకత్వం, చురుకైన నిర్వహణ విధానంతో నడిపించి భారతీయ రైల్వేలలో అత్యంత సమర్థవంతమైన జోన్లలో ఒకటిగా దక్షిణ మధ్య రైల్వేను నిలిపారు. జైన్ ఈ నెలలో జరగనున్న పదవీ విరమణ సంధర్భంగా తన గొప్పతనాన్ని , ప్రేరణను చాటారు.గడచిన మూడు సంవత్సరాలలో, దక్షిణ మధ్య రైల్వే ఆదాయం, సరుకు రవాణాలో రికార్డు గరిష్టాలను సాధించింది. స్థూల మూలాధార ఆదాయం 2022%-%23 సంవత్సరంలో రూ.18,976 కోట్లకు పెరగగా ఇది 2023%-%24 సంవత్సరంలో రూ.20,339 కోట్లకు మరియు 2024%-%25 సంవత్సరంలో రూ.20,569 కోట్లకు గణనీయంగా వృద్ధిచెందింది. తదనుగుణంగా, సరుకు రవాణా లోడింగ్, 2022%-%23 సంవత్సరంలో 131.8 మిలియన్ టన్నులు, 2023%-%24 సంవత్సరంలో 141.1 మిలియన్ టన్నులు, 2024%-%25 సంవత్సరంలో 144.1 మిలియన్ టన్నుల గరిష్ట స్థాయికి చేరుకుని నూతన రికార్డులకు చేరుకుంది. అదే సంవత్సరాల్లో వరుసగా రూ.13,051 కోట్లు, రూ.13,620 కోట్లు, రూ.13,864 కోట్లు సరుకు రవాణా ఆదాయంను నమోదుచేసి గణనీయమైన వృద్ధిని సాధించింది. అదేవిధంగా, ప్రయాణీకుల విభాగం నుండి వచ్చే ఆదాయం ఈ మూడు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం రూ.5,000 కోట్ల మార్కును దాటింది.

ఈ కాలంలో కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ మొదలైన వాటి రూపంలో మొత్తం 960 కిలోమీటర్ల ట్రాక్‌ను జోడించడం ద్వారా జోన్ నెట్‌వర్క్ విస్తరణలో గణనీయమైన పురోగతిని సాధించింది. ఇంజనీరింగ్ రంగంలో, దక్షిణ మధ్య రైల్వే దాని అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులలో కొన్నింటిని అమలు చేసింది. వీటిలో గూడూరు సమీపంలో జోన్ యొక్క పొడవైన 2.2 కిలోమీటర్ల రైలు ఫ్లైఓవర్ నిర్మాణం, కాజీ పేట బైపాస్ ప్రాజెక్ట్‌లో భాగంగా కాజీపేట సమీపంలో దాని మొట్టమొదటి రైలు-అండర్-రైలు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగింది. మూలధన వ్యయం కూడా మూడు సంవత్సరాలలో మొత్తం రూ.47,050 కోట్ల రికార్డు స్థాయికి చేరుకుంది. రైల్వే మంత్రిత్వ శాఖ దార్శనికతకు అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ధాఒలి.6,500 కోట్ల అంచనా వ్యయంతో 119 స్టేషన్లను సమగ్ర పునరాభివృద్ధి



కోసం గుర్తించింది. ఈ పరివర్తన చొరవలో భాగంగా సికింద్రాబాద్, తిరుపతి, నెల్లూరు, హైదరాబాద్, విజయవాడ, కాచిగూడ, నాందేడ్, ఔరంగాబాద్, జల్నా వంటి ప్రముఖ స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు పురోగతిలోఉన్నాయి. బేగంపేట, కరీంనగర్ , వరంగల్ వంటి మూడు అమృత్ స్టేషన్లు ఇప్పటికే పునరాభివృద్ధి చేయబడి ప్రారంభించబడ్డాయి. ఈ స్టేషన్లు అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలు, మెరుగైన వసతులు అందిస్తున్నాయి. సరుకు రవాణా, మల్టీమోడల్ లాజిస్టిక్స్ సామర్థ్యాలను మరింత మెరుగుపరిచే పదమూడు గతి శక్తి కార్గో టెర్మినల్స్ ప్రారంభించబడ్డాయి.

హైదరాబాద్ జంట నగర ప్రాంతంలో టెర్మినల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తూ, చర్లపల్లిలో ధాఒలి. 413 కోట్ల వ్యయంతో కొత్త కోచింగ్ టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ఈ ఆధునిక టెర్మినల్ ప్రపంచ స్థాయి సౌకర్యాలు, సమకాలీన స్టేషన్ భవనంతో అమర్చబడి, నగరవాసులకు ప్రయాణ సౌలభ్యాన్ని గణనీయంగా అందిస్తోంది .

ఇటీవల పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న లైన్లు మినహా, జోన్ యొక్క మొత్తం బ్రాడ్-గేజ్ నెట్‌వర్క్ యొక్క విద్యుదీకరణ పూర్తయింది. మూడు సంవత్సరాలలో 396 ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను ప్రారంభించడంతో జోన్ యొక్క లోకోమోటివ్ సంఖ్యలో గణనీయమైన వృద్ధి సాధించి , మొత్తం 1,268కి పెరిగింది , దక్షిణ మధ్య రైల్వే దేశంలో రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ లోకోలు గల జోన్‌గా నిలిచింది.ప్రయాణీకుల సేవలను పెంచే దిశలో భాగంగా ఎనిమిది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 15 కొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మరియు 28 అదనపు ఎం.ఎం.టి.ఎస్ సర్వీసులను ప్రవేశపెట్టడంలో దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఇవి పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలను సమర్థవంతంగా తీరుస్తాయి. భద్రతను మెరుగుపరిచే దిశగా , జోన్ 234 మానవసహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించి, 32 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు , 204 రోడ్ అండర్ బ్రిడ్జిలను నిర్మించింది. వేగం, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, 1,835 రూట్ కిలోమీటర్ల మేర చేసే దక్షిణ మధ్య రైల్వే యొక్క కీలక మార్గాల్లో గరిష్టంగా అనుమతించదగిన వేగాన్ని గంటకు 130 కిలోమీటర్లకి పెంచారు. దీనికి అదనంగా, నిరంతర రైలు కార్యకలాపాలను సజావుగా నిర్వహించడానికి, సమయపాలన మెరుగుపరచడానికి 173 శాశ్వత వేగ పరిమితులను తొలగించారు లేదా సడలించారు, తొమ్మిది పొడవైన లూప్ లైన్లు నిర్మించారు. 27 ఇంటర్మీడియట్ బ్లాక్ సిగ్నల్‌లను ప్రారంభించారు.సిగ్నలింగ్ వ్యవస్థల ఆధునీకరణ మరొక ప్రధాన అంశం. ఈ రంగంలో 289 రూట్ కిలోమీటర్లను ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ కిందకు తీసుకువచ్చారు మరియు 128 స్టేషన్లలో ఆధునిక ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌ను



ప్రారంభించారు. జోన్ యొక్క వర్క్‌షాప్‌లు రైల్వే బోర్డు లక్ష్యాలను అధిగమించడం ద్వారా అసాధారణ పనితీరును ప్రదర్శించాయి. గత మూడు సంవత్సరాలలో 8,800 కోచ్‌లు , 20,000 వ్యాగన్‌ల పి.ఓ.ఎచ్ అవుట్‌టర్న్‌ను సాధించాయి. స్క్రాప్ డిస్పోజల్ ద్వారా వచ్చే ఆదాయం2022%-%23లో ధాఒలి.391 కోట్లు, 2023%-%24లోధాఒలి. 451 కోట్లు మరియు 20 24%-%25లో ధాఒలి. 501 కోట్లతో స్థిరమైన పెరుగుదలను నమోదుచేసింది. ఇది జోన్ ప్రారంభం నుండి ఇప్పటివరకు అత్యధికంగా నమోదైంది.దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల భద్రతా రంగంలో, నాన్హే ఫరిష్టే, యాత్రి సురక్ష , ఉపలబ్ధ్ వంటి అనేక విజయ వంతమైన ఆపరేషన్లను నిర్వహించి తద్వారా 5,000 మందికి పైగా పిల్లలను రక్షించడం, ప్రయాణీకుల భద్రతను గణనీ యంగా మెరుగుపరచడం జరిగింది. దక్షిణ మధ్య రైల్వే తన రోజువారీ కార్యకలాపాలలో ఆవిష్కరణలను చేర్చి , సికింద్రాబాద్‌లో ఇంటర్నెట్ ఆధారిత స్మార్ట్ పంపింగ్ సిస్టమ్, ప్లాట్‌ఫారమ్ లైన్ల లోతైన స్క్రీనింగ్, యూనివర్సల్ స్పీడోమీటర్ యాప్, అధునాతన ట్రాక్ మెషిన్ ఆపరేషన్లు మరియు ఆటోమేటిక్ సిగ్నలింగ్ సిస్టమ్‌లలో ఎన్.వి.మక్స్ యొక్క ఏకీకరణ వంటి చొరవలను అమలు చేస్తోంది. అదనంగా, రోలింగ్ బ్లాక్ మేనేజ్‌మెంట్ యాప్, రైల్ కళారంగ్ యాప్, ఎల్. సి గేట్లు/ఆర్.ఓ,బి/ ఆర్. యూ. బి వెబ్ అప్లికేషన్ యాప్, రక్తదాన మొబైల్ యాప్ వంటి అనేక మొబైల్ అప్లికేషన్లు కార్యాచరణ సామర్థ్యాన్ని , వినియోగదారుల సౌలభ్యాన్ని పెంచడానికి అభివృద్ధి చేయబడ్డాయి. స్థిరమైన కార్యకలాపాలు మరియు ఇంధన పరిరక్షణలో జోన్ చేసిన కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. జాతీయ మరియు రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డులు, తి×× అవార్డులు, గ్రీన్ కో సర్టిఫికేషన్లు , షున్యాం లేబులింగ్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు జోన్ కు లభించాయి. సమగ్రమైన ఉత్తమ పనితీరుకుగాను , 2024లో సివిల్ ఇంజనీరింగ్ మరియు నిర్మాణ విభాగాలతో సహా గత మూడు సంవత్సరాలుగా రైల్వే బోర్డు ద్వారా దక్షిణ మధ్య రైల్వే పనితీరు సామర్థ్య షీల్డ్‌లతో సత్కరించబడింది.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ స్థిరమైన అభివృద్ధిని ఉటంకిస్తూ , "గత మూడు సంవత్సరాలుగా దక్షిణ మధ్య రైల్వే సాధించిన అద్భుతమైన విజయాలు ఈ సంస్థలోని ప్రతి సభ్యుని సమిష్టి కృషి , అచంచలమైన అంకితభావం ఫలితంగా సాధించాము . ప్రతి రంగంలోనూ సమయానుకూలంగా శ్రమించి , ప్రతి విషయంలోనూ రాణించిన మా అధికారులు, పర్యవేక్షకులు, ఫ్రంట్‌లైన్ సిబ్బంది చూపిన నిబద్ధతను నేను ఎంతో విలువైనదిగా భావిస్తున్నాను. పూర్తి నిబద్ధత, అధిక సామర్థ్యం మరియు అదనపు పనితీరును ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న బృందానికి నాయకత్వం వహించడం నా అదృష్టంగా భావిస్తున్నాను." అని తెలిపారు.

## సికింద్రాబాద్ క్లబ్, హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ స్క్వాష్ ఓపెన్



హైదరాబాద్,మేజర్‌న్యూస్: తెలంగాణ స్క్వాష్ ఓపెన్ మూడవ రోజు పోటీలతో ఉత్సాహభరితంగా సాగింది. సికింద్రాబాద్ క్లబ్, హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లలో జూనియర్, ఓపెన్, మాస్టర్స్ విభాగాల్లో ఉత్కంఠభరిత మ్యాచ్‌లు చోటు చేసుకున్నాయి.ఓపెన్ మెన్స్ సింగిల్స్ (సికింద్రాబాద్ క్లబ్)లో ఆర్యన్ ప్రతాప్ సింగ్ 11-8, 11-8, 16-14 స్కోర్లతో కునాల్ సింగ్‌పై విజయం సాధించాడు.రంజిత్ సింగ్ 11-8, 11-5, 11-1 స్కోర్లతో సందీప్ జాంగ్రాను ఓడించాడు.అండర్-11 బాలుర విభాగంలో నిర్వాన్ పారిఖ్ 11-2, 11-3, 11-3 స్కోర్లతో ఆయాన్ష్ కోల్టేపై గెలిచాడు.ఆరవ్ వెంకట్ కోతపల్లి 5-11, 11-6, 11-9, 8-11, 11-8 స్కోర్లతో నీల్ నామన్‌ను ఓడించాడు.అండర్-13 బాలుర విభాగంలో రిషబ్ శ్యామ్ 11-5, 11-5, 11-9 స్కోర్లతో రోషన్ సురేష్‌పై విజయం సాధించాడు. అండర్-15 బాలుర విభాగంలో వినాన్ ఖన్నా 11-7, 11-3, 11-3 స్కోర్లతో అతర్వ్ వశిష్ట్‌ను ఓడించాడు.జాగేశ్ ఛాబ్రా 11-6, 11-4, 13-11 స్కోర్లతో ఆరవ్ పాండేపై గెలిచాడు.అండర్-11 బాలికల విభాగంలో ఆర్నా పాండే 11-0, 11-4, 11-5 స్కోర్లతో గర్వి చౌదరిను ఓడించింది.అనిష్కా కుమారి 11-6, 5-11, 11-5, 11-2 స్కోర్లతో సంధ్యా యాదవ్‌పై గెలుపొందింది.మెన్స్ ఓపెన్ 45్లకుంచేరియా ఎం 11-9, 11-6, 11-7 స్కోర్లతో మయూర్ శేకేత్కర్‌పై విజయం సాధించాడు.మెన్స్ ఓపెన్ 65లో రవికృష్ణ బుర్లా 11-3, 11-5, 11-6 స్కోర్లతో మోహన్ ఎస్‌ను ఓడించాడు.

## దుకాణ సముదాయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 27) దుకాణ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుందిడిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తకు ఆహ్వానం లేదనిబిఆర్ఎస్ నాయకులు చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ శిలాఫలకం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నియోజకవర్గం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా కొత్త సాంస్కృతికి తెర లేపుతున్నారని అధికారిక కార్యక్రమాన్ని సైతంకాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చి రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను అవమాన పరుస్తున్నారని ప్రోటోకాల్ పక్కనపెట్టి శిలాఫలకంలో పేరు లేకుండాఆహ్వానించకుండా తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణ సముదాయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, ఆమనగల్లు మార్కెట్ కమిటీ సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా ఉన్న తనను ఆహ్వానించకుండా శిలాఫలకంలో పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించలేదని వారు ఆరోపించారు. తనను ఆహ్వానించకపోవడం మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎమ్మెల్యే నారాయణరెడ్డి అవివేకానికి నిదర్శనం అని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించకుండా అప్పటి బిజెపి మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల పేర్లను శిలాఫలకంలో పెట్టించి గౌరవించారని ప్రస్తుతం అలా జరగడం లేదని వారన్నారు

## పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 27) : గ్రామపంచాయతీ వర్కర్స్ చలో కమిషనర్ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు గ్రామాలను శుభ్రం చేస్తున్న కార్మికులపై ఎందుకు ఈ కఠినమైన వివక్ష అని మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ మొండి ప్రభుత్వం పేద కార్మికులను కనికరించకుండా పరిపాలన సాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ కూడ గత బి ఆర్ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తున్నది ఒకవైపు బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు అన్యాయం చేసే చట్టాలను తెస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి తొత్తుగా కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు లేకుంటే ఎక్కడికక్కడ గ్రామాల్లోని మురికి కుంటలుగా మారుతాయని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇలా జరగకుండా చూడాలంటే కార్మికులకు వేతనం వెంటనే విడుదల చేయాలి అలాగే అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదని అన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమ్మె కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

# నేటి నుంచి నగరవాసులకు అందుబాటులోకి పీజేఆర్ ఫ్లైఓవర్

## • ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం • జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడి

[redacted]

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):శేర్లింగంపల్లి జోన్ లో ఈ నెల28న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమీషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.పబ్లిక్ అకౌంట్ కమిటీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, జోనల్, ప్రాజెక్టి ఇంజనీర్ల తో కలిసి పి జనార్దన్ రెడ్డి,( శిల్పాలే ఔట్ ఫేస్2) ఫ్లైఓవర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ ముఖ్యమంత్రి చే ప్రారంభం కానున్న ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ శిలాఫలకం ప్రాంతాన్ని అదే విధంగా పబ్లిక్ మీటింగ్ ఏరియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ....రూ.182.72 కోట్ల అంచనా వ్యయం తో ఓ ఆర్ ఆర్ నుండి కొండాపూర్ వరకు1.20 కిలో మీటర్ల తో 6 లైన్ బై డైరెక్షన్ శిల్ప లే ఔట్ ఫేస్ – 2 ఫ్లై ఓవర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ నెల 28 న సాయంత్రం 4 గంటలకి ప్రారంభించనున్నారని అందుకు ఏర్పాటును పరిశీలించి నట్లు తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ వలన ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, మాదాపూర్, శంషాబాద్ వెళ్ళేందుకు ఫ్లై ఓవర్ వలన ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని పేర్కొన్నారు.అంతేకాకుండా తిరుగు ప్రయాణంలో కొండాపూర్ కు వెళ్ళేందుకు గచ్చిబౌలి జంక్షన్ లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నేరుగా సకాలంలో గమ్య స్థానానికి వెళ్లేందుకు వెసులు బాటు ఉంటుందని కమీషనర్ కర్ణన్ తెలిపారు.కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ హేమంత్ సహదేవ్ రావు, ప్రాజెక్టు సి ఈ భాస్కర్ రెడ్డి, ఎస్.ఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ.ఈ తదితరులు పాల్గొన్నారు.

[redacted]

## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః పంచాయతీరాజ్ ఉద్యోగుల,కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఛలో పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, గౌరవ అధ్యక్షులు ,రాష్ట్ర అధ్యక్షులు చాగంటి వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దంతాల మండలం నేతలు కన్నాతోపాటు పలు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలనుంచి ఆగిపోయిన వేతనాలు గ్రీన్ చానల్‌ద్వారా వేతనాలు చెల్లించాలని,మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జి.వో. నెంబర్ 51ను సవరించాలని,కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని 15లక్షలకు అమలు చేయాలని,తదితర డిమాండ్ల పరిష్కారం చేసేవరకు తాము న్యాయబద్ధంగా ధర్నా చేసి,తమ డిమాండ్లను పరిష్కరించుకుంటామన్నారు.

# 'ప్రభుత్వ విద్యను కాపాడాలని' తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటి ధర్నా

## అమానవీయ ఆర్థిక కాంక్ష పతనానికి హేతువు! : ప్రొ.హరగోపాల్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగాన్నిరక్షించాలని కోరుతూ ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు,కమిటీ ప్రతినిధులు ,ప్రజాసంఘాల నేతలు ,విద్యార్థి సంఘాల నేతలు-ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా,సదస్సు నిర్వహించారు.ప్రొ .హరగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యమానవీయ సమాజాన్ని నిర్మించేదిశగా ఉండాలని, విలువలతో కూడిన విద్య అవసరమని హరగోపాల్ పేర్కొన్నారు. అమానవీయ ఆర్థిక కాంక్ష పతనానికి హేతువని, ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యను ,విదేశీ విశ్వవిద్యాలయాలను నిలిపివేయాలని కోరారు.సోషలిజం, సెక్యులరిజం అనే పదాలను రాజ్యాంగం నుండి తొలగించాలని పలువురు బీజేపీ నేతలు కోరడాన్ని హరగోపాల్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ విలువలను మనంరక్షించుకోవాలని కోరారు. 'అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని' సాక్షాత్ సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కానీ రాజకీయ నిర్మాణంలో వొదిగిపోయాక వ్యక్తుల ప్రవర్తన మారిపోతుందని ఆయన పేర్కొన్నారు.కుటుంబంలో కుటుంబ సభ్యులే పరస్పరం దాడులు చేసుకుని హత్యచేసుకునే వ్యవస్థ మన సమాజంలో పెరగడం దారుణమని, విలువలతో కూడిన విద్యను మనం బాలలకు




అందివ్వాలని కోరారు. నాణ్యమైన విద్యను పేరెంట్స్ కోరుతున్నారని, మన సమాజంలో నాణ్యమైన విద్యను కోరే డిమాండ్ రావడం గొప్ప సామాజిక చైతన్యమని హరగోపాల్ పేర్కొన్నారు.టీపీటీఎఫ్, డీటీఎఫ్, పీడీఎస్‌యూ,ఏఐఎస్ఎఫ్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.జాతీయ విద్యావిధానంలో పలు మార్పులు తీసుకురావాలని ధర్నాలో పాల్గొన్న నేతలు సూచించారు.కేంద్రబడ్జెట్‌లో 10శాతం, రాష్ట్రంలో 20శాతం నిధులు కెటాయించాలని కోరారు.14డిమాండ్లతో ఈ ధర్నా జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు ఏక్కువగా జరగాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. గోల్కొండ ఏరియా ఆసుపత్రి, కుమ్మర్‌వాడిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలు,బాలింతలు,పిల్లలు, వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు పూర్తిగా కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూడాలని,వైద్యులు సమయ పాలనను పాటించాలని,ఏరియా ఆసుపత్రిలోని సర్జికల్ ఓ.పి.,కంటి,డెంటల్, చిన్న పిల్లల, ప్రసూతి ప్రసవాల గది,ఎక్స్‌రే,ఈ.సి.జి. గదులను, కుమ్మర్‌వాడి పిహెచ్.సి.లో ఓ. పి. రిజిస్టర్,హాజరు రిజిస్టర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్,అదను డి.ఎంహెచ్.ఓ డా. మురళీధర్, డా. అయేషా సుల్తానా,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4న సెక్రటేరియట్ ముట్టడి: తెలంగాణ నిరుద్యోగ జేఏసీ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః హలో నిరుద్యోగి ఛలో సెక్రటేరియట్ స్లోగన్‌తో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు నిచ్చింది.జూలై 4న ఈ ఆందోళన ఉంటుందని జేఏసీ సభ్యులు పేర్కొన్నారు.అన్నిజాబ్ నోటిఫికేషన్స్ విడుచేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ ఆందోళన కార్యక్రమం ఉంటుందని పలువురు విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు.సీపీఎం తెలంగాణరాష్ట్ర ప్రధానకార్యదర్శి జాన్ వెస్లీ విద్యార్థుల డిమాండ్‌కు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## బోనాలు నిధులకు ఆలయాల నిర్వాహకులు దరఖాస్తు చేసుకోండి ఎమ్మెల్యే ముఠాగోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాలు నిధుల మంజురుకు దరఖాస్తులు అందించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. ప్రతి సంవత్సరం బోనాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి దేవాలయాలకు అలంకరణ, ఇతరత్రా అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసే సంప్రదాయాన్ని పాటిస్తోందని తెలిపారు. ఆలయం లెటర్ హెడ్ తో పాటు ఆలయం ఫొటో, ప్రెసిడెంట్, సెక్రటరీ ఆధార్ కార్డు జిరాక్స్, ఆలయం బ్యాంక్ అకౌంట్ వివరాలు తదితర వివరాలతో అందజేయాలని సూచించారు. గత సంవత్సరం పొందిన చెక్కు జిరాక్స్ కాపీని కూడా అందించాలన్నారు. గాంధీనగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.ఇతర వివరాల కోసం..బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముచ్చకుర్తి ప్రభాకర్ సంప్రదించాలని. సెల్ నెంబర్.
93922 22117 సంప్రదించాలని తెలిపారు

## 1నుండి ఇనాక్ సాహితీ వారోత్సవాలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃజూలై 1 నుండి వారంరోజు లపాటు త్యాగరాయగానసభలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ సాహితీవారోత్సవాలను గానసభ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ప్రతిరోజు సాయంత్రం 6గం.లకు ఈ సభలు ఉంటాయి .ఇనాక్ సాహిత్య సృష్టి-దృష్టి అనే గ్రంథం తొలిరోజు ఆవిష్కరిస్తారు.ఆలోకనం-సాహిత్యవిమర్శ, ఇనాక్‌సాహిత్యం-బహుముఖ తత్త్వం, ఇనాక్ సాహిత్యంలోకి, ఇనాక్ రచన రంధి నవల అవోకన ,ఇనాక్‌సాహిత్య దృక్పథం, ఇనాక్ రచన తిరుప్పాళ్ ఆళ్వార్ జీవిత చరిత్ర -ఇలా ప్రతిరోజు ఒక పుస్తకం చొప్పున మొత్తం 7 పుస్తకాల ఆవిష్కరణ నిర్వహిస్తున్నారు. ఈసభలను గానసభ అధ్యక్షుడు కళావీఎస్‌జనార్ధనమూర్తి పర్యవేక్షిస్తారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమా నగర్ కాలనీ మహిళా భవన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'నృత్య కళానిలయం' శుక్రవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అరుణ, సుజాత, లక్ష్మీ, శిరీష, రేఖ, ఝాన్సీ, సంధ్య, నిత్య కళాబృందం పాల్గొన్నారు **-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# ఆన్ తే రా కిచెన్ అండ్ బార్ సరికొత్త అవుట్‌లెట్ షురూ



అమీర్ పేట,మేజర్ న్యూస్:నగరంలో మంచి తెలుగు వంటకాలకు,ఆహ్లాదకరమైన డైనింగ్ అనుభవాలకు పేరుగాంచిన ఆన్ తే రా కిచెన్ అండ్ బార్,తమ ఆరో బ్రాంచ్‌ను నగరంలోని మదీనా గూడా లో ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్ తే రా పేరులోనే దాని ప్రత్యేకత ఉంది.ఆంధ్ర,తెలంగాణ,రాయలసీమ ప్రాంతాల పేర్ల మొదటి అక్షరాలతో ఏర్పడిన ఈ పేరుకు తగ్గట్టుగానే,ఈ బ్రాండ్ తెలుగు వంటకాల సంప్రదాయాలపై అపారమైన ప్రేమను కలిగి ఉందన్నారు.ఇక్కడ మూడు తెలుగు ప్రాంతాల ప్రసిద్ధ,ఎన్నో ఏళ్లుగా ఆదరణ పొందుతున్న వంటకాలను ఒకేచోట చేర్చి,ఆధునిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తున్నారు.ఇది కేవలం రెస్టారెంట్ మాత్రమే కాదు.ఇది తెలుగు సంస్కృతిలోకి ఒక ప్రయాణం.ఆహారం కథలు చెప్పే,ప్రతి వంటకం మా మూలాలకు గౌరవం లాంటిదని మేము సృష్టించాం" అని ఆయన వివరించారు.మా లక్ష్యం కేవలం కడుపు నింపే భోజనం అందించడం మాత్రమే కాదు ు తెలుగు వారి ఆత్మీయ ఆతిథ్యాన్ని పూర్తిగా ప్రతిబింబించే ఒక మధురానుభూతిని సృష్టించడమే మా ప్రధాన ఉద్దేశం.మా వంటకాల సంప్రదాయాన్ని,రుచిని,మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ,కుటుంబాలకు, ఆహార ప్రియులకు, మరియు అలసటను దూరం చేసుకుని విశ్రాంతి తీసుకోవాలనుకునే స్నేహితులకు ఆన్ తే రా ఒక కొత్త,అభిమాన ప్రదేశంగా మారుతుందని మేము బలంగా ఆశిస్తున్నాం" అని వివరించారు.మీరు మీ ప్రియమైన కుటుంబ సభ్యులతో,స్నేహితులతో కలిసి హాయిగా రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదించవచ్చు, పానీయాలు తీసుకోవచ్చు, మరియు రోజువారీ ఒత్తిడిని మర్చిపోయి విశ్రాంతి తీసుకోవచ్చు.ఎందుకంటే ఇక్కడ కేవలం నోరూరించే వంటకాలు,పానీయాల గురించి మాత్రమే కాదు, ఇది నిజానికి బంధాలను బలపరుచుకుంటూ,అందరూ కలిసికట్టుగా గడిపే విలువైన సమయం గురించని అన్నారు.

# బెంగళూరు యువకుడు పంజాగుట్ట నెక్ట్స్ గల్లేరియా మాల్ వద్ద అదృశ్యం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బెంగళూరుకు చెందిన యువకుడు సురేంద్ర (వయస్సు 30) నగరంలోని పంజాగుట్టలోని నెక్ట్స్ గల్లేరియా మాల్ వద్ద అదృశ్యమయ్యాడు. యోగ టీచర్‌గా పని చేస్తున్న సురేంద్ర, తన స్నేహితుడితో కలిసి మంగళవారం నాడు నెక్ట్స్ గల్లేరియా మాల్‌ను సందర్శించాడు. కొద్దిసేపటి తర్వాత సురేంద్ర "మనసు బాగాలేదు" అని చెప్పి తన స్నేహితుడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు.అంతటితో ఆగకుండా, అతను తన వాట్సాప్ స్టేటస్‌లో " గుడ్ బై " అనే సందేశాన్ని పెట్టిన వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు తెలిసింది.



దీనితో అతని కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సురేంద్ర గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు వెంటనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గోల్కొండ కోటలో అమ్మవారి బోనాల ఉత్సవాలు సందర్భంగా బందోబస్తును పర్యవేక్షించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గొల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గోల్కొండ కోటలో పోలీసు బందోబస్తును తన కిందిస్థాయి అధికారులతోకల్సి గోల్కొండ కోటను పూర్తిగా పరిశీలించారు. ప్రారంభంలో ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,ట్రాఫిక్ జాయింట్ సి.పి.డి. జోయల్ డేవిస్,ఎస్.బి. డి.సి.పి. కె. ఆపూర్వరావు, సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,టాస్క్‌ఫోర్స్ అదనపుడి.సి.పి. అందె శ్రీనివాసరావు,గోల్కొండ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్‌తోపాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,అదనపు పోలీసు బలగాలు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,షీ టీమ్, టాస్క్‌ఫోర్స్, ఎస్.బి.,ఇంటెలిజెన్స్,మహిళా పోలీసులు,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గోరింటాకు పండుగ





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు సంబరాలను నాగోల్ లోని, కో ఆపరేటివ్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై మాట్లాడుతూ గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకొని జరుపుకునే సంబరాలు అని తెలిపారు. ఈ సంబరాలు ఆషాడమాసంలో ప్రత్యేకంగా జరుపుతారు. ఐవిఎఫ్ తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించినందుకు మహిళా విభాగం కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా విభాగం చైర్‌పర్సన్ ప్రతి ఉప్పల స్వప్న ప్రధాన కార్యదర్శి మంజుల సారిధ్య వహించారు. సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్, కోశాధికారి కొడిపాక నారాయణ, సికింద్రాబాద్ అధ్యక్షుడు బెలిదే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5న బండి నారాయణ స్వామికి రావూరి పురస్కారం ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస ః జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై5న సామితీవేత్త బండి నారాయణస్వామికి జ్ఞాన్‌పీఠ పురస్కార గ్రహీత డా.రావూరి భరద్వాజ స్మారక సాహితీపురస్కారాన్ని త్యాగరాయగానసభలో ప్రదానం చేస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి పేర్కొన్నారు. రచయిత్రి కన్నెగంటి అనసూయకు రావూరి కాంతమ్మ స్మారక సాహితీసేవా పురస్కారాన్నిప్రదానం చేస్తున్నట్లు జీవీఆర్ తెలిపారు.జస్టిస్ బి.శేష శయనారెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా.జె.చెన్నయ్య, రావూరి వెంకట కోటేశ్వరరావు,జీఎస్‌కే మాధురి, పెద్దూరి వెంకటదాసు అతిథులుగా హాజరవుతారు. శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ ఆధ్వరయలో సంగీత విభావరి, బేబి శేష బట్టార్ ఆరోహి శరణ్య ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాన్ని నిర్వహిస్తున్నారు.

## హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం వచ్చే నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్, ఎస్ఐ రాజేష్, బి.ఆర్.ఎస్ డివిజన్ సీనియర్ నాయకుడు నక్క రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చెన్నగుండ్ రవీందర్ గౌడ్ కల్యాణ వార్షికోత్సవానికి సంబంధించి వాల్ పోస్టర్, పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు భాస్కర్ సాగర్, ఉగాది ఎల్లప్ప, జరిగే విష్ణు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు వారంధ స్వామి, అధ్యక్షుడు ఎర్ర రవీందర్, ఉపాధ్యక్షుడు జోరల నాగభూషణం, కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

.,

## శ్రీరామ నగర్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ సమస్య పరిష్కారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని శ్రీరామ నగర్ కాలనీలో ఎన్నో రోజుల నుంచి తాగునీటి ఉన్న సమస్యను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం రూ.24 లక్షలతో నూతన తాగునీటి పైప్లైన్ పనులను కార్పొరేటర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు రమేష్, సక్రు నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రారంభం అయిన బోనాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవాలయంను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లక్ష్మణ్ యాదవ్, గోవింద్‌రాఠి,డా. భగవంత్‌రావులను ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా సత్కరించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
28 జూన్ 2025

## గొర్రెల కాపరులను పట్టించుకోని ప్రభుత్వం: సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి సోమనబోయిన



హైదరాబాద్, జూన్ 27: మేజర్ న్యూస్: తెలంగాణలో గొర్రెల, మేకల జనాభా దారుణంగా తగ్గిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి సోమనబోయిన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని గొర్రెల పెంపకంపై ఆధారపడిన 12 లక్షల కుటుంబాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తార్నాకలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ, 21వ లైవ్‌స్టాక్ సెన్సెస్ ప్రకారం రాష్ట్రంలో గొర్రెలు, మేకల సంఖ్య 2.4 కోట్ల నుండి 2 కోట్లకు పడిపోయిందని తెలిపారు. భారత ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ నివేదికల ప్రకారం తెలంగాణలోని గొర్రెల్లో 16% "బ్రూసెల్లోసిస్" వ్యాధి సోకిందని, దీంతో మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడం లేదని, ఫలితంగా గొర్రెలు రకరకాల వ్యాధులతో బాధపడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెల కాపరులు కూడా గొర్రెల వలె మూగజీవాలుగా మిగిలిపోతున్నారని, రాష్ట్రానికి పెద్ద ఎత్తున మాంసం సరఫరా చేస్తున్న వారి రక్షణ కరువైందని సింహాద్రి అన్నారు. ప్రభుత్వం వారికి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆరోగ్య సేవలను కూడా పట్టించుకోవడం లేదని, ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఇచ్చే "డీ-వార్మింగ్" నిధులను కూడా ఆపేసిందని ప్రొఫెసర్ సింహాద్రి తెలిపారు. విత్తన పొట్టేళ్ల సరఫరాను కూడా నిలిపివేశారని, ప్రభుత్వం గొర్రెల పెంపకాన్ని బలోపేతం చేసి మాంసోత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వ "ఎన్‌ఎల్‌ఎం స్కీమ్"కు రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీలు ఇవ్వకపోవడంతో గొర్రెల కాపరులు ఆ పథకాన్ని వినియోగిం చుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్‌లోని మామిడిపల్లి నుండి గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని తొలగించి వందల ఎకరాలను ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేశాయని సింహాద్రి గుర్తు చేశారు. తక్షణమే మామిడిపల్లిలో మిగిలిన భూమిని ఫెడరేషన్‌కు కేటాయించి గొర్రెల కాపరుల రీసెర్చ్ %డ% ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గొర్రెల కాపరులకు గొర్రె మాంసాన్ని ఎగుమతి చేయగల సత్తా ఉందని, ఇది తెలంగాణ ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. గొర్రెల కాపరుల ప్రాథమిక సంఘాలు, జిల్లా యూనియన్ల ఎన్నికలు జరపకపోవడంతో గొర్రెల ఫెడరేషన్ నిరుపయోగంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలు, మేకల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సమాజ్‌వాది పార్టీ తరుపున డిమాండ్ చేశారు

## పూరి జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్: పూరి జగన్నాథ్ రథయాత్రను పురస్కరిం చుకుని శుక్రవారం గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రాజాసింగ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రథయాత్ర ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి ఆయన జగన్నాథ్ రథయాత్ర శుభకాంక్షలు తెలిపారు.

# పీజేఆర్ పేరును ఫ్లై ఓవర్‌కు పెట్టడం అభినందనీయం

- ఈ ప్రాంత అభివృద్ధికి పీజేఆర్ ఎనలేని కృషి చేశారు
- నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి క ధన్యవాదాలు
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశాల్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల జస్వంత్ రావు దేశాల్ ఉన్నారు. నాకు ప్రాణసమానమైన నా రాజకీయ గురువు, సికింద్రాబాద్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన నేత పిజెఆర్ అని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు "పీ.జె.ఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు తోపాటు దేశాల్ మిత్ర మండలి సభ్యులు, రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మున్ముందు మరిన్ని గుర్తింపులు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా, ఆయన



త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని దేశాల్ అన్నారు.

## గోదాంపై నుంచి పడి వ్యక్తి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్ : ఓ విత్తనాల గోదాంపై పైగల పాతరేకులను తీసివేసి కొత్త రేకులు అమర్చుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి చనిపో యాడు. సీఐ నాగరాజు గౌడ్?వివరాల ప్రకారం.. హయ త్?నగర్? పోలీస్? స్టేషన్?పరిధిలోని కోహెడ గ్రామ శివారు లో గల జీనియస్ విత్తనాల గోదాం పైకప్పు కొత్త రేకులను అమర్చడం కోసం కోహెడ గ్రామానికి చెందిన మహేశ్వర చారి, విష్ణు చారి అనే ఇద్దరు వ్యక్తులు పని కుదుర్చుకున్నారు. శుక్రవారం ఉదయం మహేశ్వర చారి, విష్ణు చారి , వారి స్నేహితుడు పొట్లచెరువు మల్లేశ్?(55) కలిసి గోదాం వద్దకు వెళ్లారు. పనులు చేస్తుండగా మధ్యాహ్నం సమయంలో మల్లేశ్?ప్రమాదవశాత్తు గోదాం పైనుంచి కిందపడిపోగా తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స కోసం 108 అంబులెన్స్ సాయంతో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ తరలిస్తుండగా.. మార్గం మధ్యలో చనిపోయాడు. పోస్టుమార్టం కోసం మల్లేశ్? మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# చిప్పకూడు తిన్నా తెలిసిరాలేదా..?

- చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- కేసిఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టిడిపి పాఠాలు నేర్చినవారే
- బిర్యాని, రొయ్యల పులుసు గురించి 'కవిత' మాటలా..!
- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు



షాద్‌నగ ర్, మేజర్‌న్యూస్ (జూన్ 27): తీహార్ జైలులో చిప్పకూడు తిన్నాగాని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు అసలు విషయం ఇంకా తెలిసిరాలేదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఎద్దేవా చేశారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో బక్కని నర్సింలు మీడియాతో మాట్లాడుతూ బనకచర్ల వ్యవహారంలో కవిత చేసిన వాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో ఉండి వచ్చిన కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై విమర్శలు చేయడం పూర్తిగా అవివేకం అన్నారు. సముద్రంలోనికి వృదాగా పోతున్న గోదావరి నీటితో రాయలసీయ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేస్తున్న క్రమంలో పోలవరరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఇరు రాష్ట్ర ప్రజలకు రాజకీయంగా చోటుచేసుకుంటున్న సంఘటనల గురించి తెలియాలన్నారు. కేంద్ర జలవనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని ఈ విషయమ్మై సమాలోచనలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటుగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్దంగా ఉంటాయన్నారు. ఇదంతా పక్కనపెట్టి బనకచర్ల విషయాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కవిత చేస్తున్న వ్యాఖ్యలు అర్దరహితమన్నారు. చంద్రబాబును విమర్శించే ముందు కవిత ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రోజా ఇంటికి వెల్లి కుటుంబ సమేతంగా రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని చెప్పింది కేసిఆర్, కవిత కాదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో తెలంగాణలో కేసిఆర్ పరిపాలన గురించి కవిత మాట్లాడితే బాగుంటుందన్నారు. కాళేశ్వరం అక్రమాలపై కేసిఆర్, హరీశ్‌రావు, ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందించాలన్నారు. టిడిపి పార్టీ నేర్పిన పాఠాల ద్వారానే మీ తండ్రి ముఖ్యమంత్రి అయ్యారని, రేవంత్ రెడ్డి కూడా టిడిపిలో పాఠాలు నేర్చుకున్నవారేనన్న విషయం మరవకూడదన్నారు. టిడిపి పార్టీ ఎందరికో రాజకీయ జీవితం అందించిందని తెలంగాణ సెంటిమెంట్‌తో అదికారంలోనికి వచ్చి ప్రజలను దోచుకున్న మీకు ఆ విషయం తెలియదని మండిపడ్డారు.

## రాంబల్‌నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 27): రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన సభ్యుడు రాంబల్ నాయక్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పరామర్శించి సానుభూతిని తెలిపారు. రాంబల్‌నాయక్ తండ్రి గోప్య నాయక్ గురవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట పరిధిలో పొడగుట్టతండాకు వెల్లి రాంబల్‌నాయక్‌ను పరామర్శించి గోప్య నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుడిని ప్రార్థించారు. అధేవిధంగా చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ మాజీ సర్పంచ్ అక్రమ్ సోదరుడు ఖాజాపాష అనారోగ్యంతో మృతి చెందడంతో అక్రమ్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట చౌదరిగూడ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆసీఫ్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్దన్‌రెడ్డి, నాయకులు రాంచందర్‌నాయక్, నర్సింహ్మా పాల్గొన్నారు.